స్థాపితము 1925 రిజిష్టర్ నెం ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమ రెడ్డి ఎమ్. ఏ.

సంపుటి: 14 సంచిక: 185 :: హైద్రాబాద్, శనివారము 15 - 7 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD

101465

ఇతోధిక ఎరువుల పథకానికి రు.50 లక్షలు

హైదరాబాదు, జులై 14: రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో 1961-62లో ఇతోధిక ఎరువులపథకం అమలుజరుపడానికి ప్రభుత్వము రు. 50 లక్షలు మంజూరు చేసింది. ఈ మొత్తము రసాయనిక ఎరువులు కొనుగోలుకై రైతులకు ఋణాలుగా పంచిపెట్టేందుకు వివిధ జిల్లాలకు కేటాయించబడుతుంది. అమ్మోనియం సల్ఫేటు, ఇతర నత్రజని సంబంధమైన ఎరువులు, సూపర్ ఫాస్ఫేటు, ఇతర ఫాస్ఫేటు సంబంధమైన ఎరువులు, పోటాషియం వున్న ఎరువులు, ధరల నిర్ణయ సంఘము ఆమోదించిన ఇతర స్టాండర్డు ఎరువు మిశ్రమాలు, వేరుశనగపిట్టు, ఆముదపుపిట్టు, ఇతర నూనెపిట్టులు రైతులు కొనవచ్చాలి. ఒక్కొక్కరికి ఇదివరకులాగే రు. 500 లు కంటే ఎక్కువ ఇవ్వకూడదని కూడా ఆదేశించబడింది.

సహకార సేద్యానికి చవుడు భూములు

హైదరాబాదు, జులై 14: నీటి పారుదల సౌకర్యాలు లేని స్థలాలలో 250ఎకరాలు లేకఅంతకుమించిలభించేచౌడుభూముల సహకార వ్యవసాయానికి ప్రత్యేకించ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిర్ణయించినది. ఇట్టి భూములు సేద్య యోగ్యము చేయబడిన తర్వాత సహకార సేద్యానికి ఇవ్వబడుతవి. ఇవి 180 వేల ఎకరాల మేరకు ఆంధ్రప్రదేశ్ లో లభించగలవని అంచనా.

కేంద్ర ప్రభుత్వము ఈ భూములు సాగులోనికి తేవడానికి ఋణాల మంజూరు చేయగలదు.

ప్రతిగ్రామానికి వ్యవసాయోత్పత్తి పథకం అవశ్యకత



గ్రామ వికాస మహాసభ సర్వసభ్య సమావేశం జూబ్లీ హాలులో వివిధ ఉపసంఘాల నివేదికల పరిశీలిస్తున్న దృశ్యం

సహకార సంఘాలు, రైతుల తోడ్పాటుతో అమలు

సమాజవికాస వార్షిక మహాసభలో పునరుద్ఘాటన

హైద్రాబాద్, జులై 14

దేశంలోని ప్రతిగ్రామానికీ ఒక వ్యవసాయోత్పత్తి పథకాన్ని రూపొందించాలని ప్రతి రైతునుంచి సహకారాన్ని సాధించాలని సమాజ వికాస మహాసభ సర్వసభ్య సమావేశంలో ఈవేళ పునరుద్ఘాటించబడింది. ఈ పథకాల అమలుకు సహకార సంఘాల సహకారాన్ని గూడా గ్రామ పంచాయతీలు పొందాలని, అమలు జరుపాలని సూచించడమైనది.

ఈ వ్యవసాయోత్పత్తి పథకాలలో స్వయంసహాయక కార్యక్రమాలు కొన్నీ, పరసహాయముతో నిర్వహించే కార్యక్రమాలు కొన్నిఉంటాయి. గ్రామ పథకంలో ఏయే అంశాలను చేర్చాలో చర్చించి నిర్ణయించడంలో గ్రామ పంచాయతీలకు తోడ్పడడం విస్తరణశాఖ వారి విధులలో ఒకటిగా ఉంటుంది. ప్రతిగ్రామానికీ ఖచ్చితంగా ఎంత పరిమాణంలో పప్పుధాన్యాలు, పరపతి మొదలైనవి లభ్యం అవుతాయో తెలియపరచడానికి బ్లాకు సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలి.

ఇరిగేషనువనరుల నిర్మాణం, వాటి పూర్తి సద్వినియోగం భూమివాలును బట్టి భూసార సంరక్షణకు కరకట్టలు పోయడం, బంజరు భూములను సాగుకు లాయకీ చేయడం, మురుగు పారుదల సౌకర్యాలు ఏర్పాటు చేయడము, వంట ఉమ్మడిగా కొందరుగాని అంతాగాని కలిసిచేయవలసిన పనులను కూడా గ్రామ వ్యవసాయోత్పత్తి పథకాలలో చేర్చడం అవసరమని సభవారు నొక్కి చెప్పారు.

ప్లానింగుకుసంబంధించిన యంత్రాంగముకంటే, గ్రామవ్యవసాయోత్పత్తి పథకాలలో ప్రజలను సన్నిహితముగా పాల్గొనేట్టు చేయడం ముఖ్యమని సభవారు అభిప్రాయపడ్డారు. పథకాలను తయారు చేయడం, వాటిని అమలు పరచడం విషయంలో, గ్రామ సహాయ అభ్యుదయం దృష్టిగలుగల రైతులకు సన్నిహితమైన అనుబంధం కల్పించాలి.

రైతుల పొలాలమీదకు వెళ్ళి మేలిరకం వ్యవసాయ విధానాలను స్వయంగా చూసి అవగాహన చేసుకోగలందులకై, ఒక గ్రామంనుంచి మరో గ్రామానికీ, ఒక బ్లాకు నుంచి మరో బ్లాకుకు, ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు, మండలంలోని ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికీ, ఒక మండలంనుంచి మరో మండలానికీ, రైతులను పంపుతూ ఉండాలని సిఫార్సు చేశారు.

ఇతర సంఘాల నివేదికలను చర్చించిన మీదట, మహాసభ వారు మరికొన్ని సిఫార్సులు చేశారు; వ్యవసాయశాఖవారి పర్యవేక్షణలో ప్రభుత్వము తన స్వంత విత్తశాఖ క్షేత్రాలను నిర్వహించాలని వారు సూచించారు.

శ్రేష్ఠమయినవిత్తనాల కృషీ, పశువుల ఉత్పత్తికృషీ, వ్యవసాయోత్పత్తి పథకాలతో జోడించవలసి ఉన్నది. నమోదు చేసుకున్న ఉత్పత్తిదార్లకు విత్తనాల ఉత్పత్తి విషయంలో ఆటు నాణ్యంలోనూ, ఇటు పరిమాణములోనూ శిక్షణ ఇవ్వాలనీ, విత్తనాల మళ్ళను సక్రమముగా అజ్మాయిషీ చేసి ఉత్పత్తులను పరీక్షించాలని కూడ సిఫార్సు చేశారు.

మేలురకం విత్తనాల నాణ్యరక్షణలో సహకారశాఖలోని అన్నిస్థాయిలలోని సిబ్బందికి శిక్షణగరపాలనీ పాసు సదుపాయాలను పూర్తిగానూ సవ్యంగానూ వినియోగించుకునేట్లు చేయడానికి చర్యలు తీసుకోవాలనీ, నీటి పంపులు ప్రయివేటు గొట్టపుబావులను శక్తికిమించి వినియోగించని విషయము ఆ పనులకు ఆర్థిక సహాయము మంజూరుచేసేటప్పుడు దృష్టిలో ఉంచుకోవాలని కూడా సమావేశం సిఫారసు చేసింది.

స్థానిక ఎరువుల వినియోగం విషయంలో కంపోస్టు ఎరువుల వాడకం పెంపుదల కృషి ఆశించిన ఫలితాలను సాధించలేదని, కంపోస్టుఎరువులకార్యక్రమాన్ని కూడా వ్యవసాయోత్పత్తి కార్యక్రమాలలో కలపాలని సిఫార్సు చేశారు.

పచ్చి ఎరువుల వాడకాన్ని పెంపొందించడానికి జరిగినకృషి కొన్నిరాష్ట్రములలో విజయవంతమైనదనీ, పచ్చి ఎరువు విత్తనాలు తగినన్నిలేని గ్రామముల అవసరాలకు కేంద్ర ఆహారవ్యవసాయ మంత్రిత్వశాఖ వెలకొల్పనున్న మేలురకం విత్తనాల కార్పొరేషన్ తీర్చాలని సిఫార్సు చేయబడింది.

గ్రామ పరిశ్రమల అభివృద్ధి కృషి ప్రగతిని సమీక్షించి గ్రామ పరిశ్రమాభివృద్ధికి సమన్వితమయిన సమగ్రమయిన ఒక పథకాన్ని రూపొందించాలనీ, గ్రామాలలో పారిశ్రామిక వాడల స్థాపన, ఉమ్మడి సౌకర్యాలు గలకేంద్రాలు, వర్కుషాపులు, గ్రామ విద్యుచ్ఛక్తి సరఫరాకేంద్రాలు, వృత్తి మేస్త్రీలకు మేలురకం పనిముట్ల సరఫరా మొదలయిన వాటినిఏర్పాటు చేయాలని సిఫార్సు చేశారు.

శ్రీ వి.టి. కృష్ణమాచారి ఈసమావేశానికి అధ్యక్షత వహించారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతీయసంఘం

జులై 17 న ఉదయం 9గంటలకు అసెంబ్లీహాలులో సమావేశమవుతుంది. 18, 19 తేదీలలో కూడా సమావేశం కొనసాగవచ్చు

చైనీస్ సైనికుల దుర్భర జీవితం

లండన్, జులై 14

"టిబెట్ లో చైనా సైనికులు నిరంతర భయసందేహాలతో నివసిస్తున్నారు. వారి జీవితం ఎంత కష్టమయమైనా తమ బాధల బయటికి ఏమాత్రం చెప్పుకునే వీలులేదు." భారత దేశంలో ఆశ్రయాన్ని పొందిన చైనీస్ సైనికుడు అన్నమాటలు ఇవి. చైనీస్ సైనికుల ఎక్కువ కాలము పనిచేయించి జాలీ ఛాలని రేషన్ ఇస్తారని, ఇచ్చే వేతనాలు స్వల్పమేనని, వాని లో ఎన్నో కోతలు ఉంటాయని ఈతను తెలిపాడు. ఇట్టి దుర్భర జీవితాన్ని అనుభవించడమే కాక కొసకు వారి సన్నిహిత బంధువులు చనిపోయినా వెళ్ళి చూచి రావడానికి సైనికులకు సెలవు ఇవ్వబడదట. భారత దేశంలో స్వేచ్ఛగా జీవించవచ్చని ఇక్కడి టిబెట్ శాంతి శిబిరాలు చూస్తే స్పష్టమవుతున్నదని ఈ సైనికుడు తెలిపాడు.

హెచ్.యస్. (మల్టీపర్పస్) యస్. సి. పరీక్ష

1961 అక్టోబరులో జరిగే తెలంగాణా హయ్యర్ సెకండరీ (మల్టీపర్పస్) స్కూల్ సర్టిఫికెట్ పరీక్షకు దరఖాస్తులు పంపుకోవడానికి ఆఖరు తేదీ వింబంధ రుసుము లేకుండా ఐతే జూలై 25 అనీ, రు. 2/-ల విలంబన రుసుముతో అయితే ఆగస్టు 4 అనీ హైద్రాబాదు సెకండరీ విద్యాబోర్డు జాయింట్ కార్యదర్శి ప్రకటిస్తున్నారు.

ఇండియాతో పాక్ శాంతిని కాంక్షిస్తుంది

కాని కాశ్మీర్‌ను వదలుకొనేదిలేదని జనరల్ అయూబ్ ప్రకటన

వాషింగ్టన్, జులై 14

పాకిస్తాన్ భారతదేశముతో శాంతియుత సంబంధాలు కల్గియుండాలనే కాంక్షకలిగియున్నదని పాక్ ప్రెసిడెంట్ జనరల్ అయూబ్ ఖాన్ నిన్న ఇచట జాతీయ విలేఖరులక్లబ్బు ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ అన్నారు.

పాకిస్తాన్ కాశ్మీర్‌ను వదలుకోలేదని, యీవారం ప్రెసిడెంటు కెన్నడితో వైట్‌హౌస్‌లో జరిపినచర్చల సందర్భంగా భారతదేశానికి ఆయుధ సహాయం చేయుటకు అమెరికా తీసుకున్న నిర్ణయంవలన పాకిస్తాన్, అమెరికా సంబంధాలకు గొప్పవిఘాతము కలుగగలదని తెలియజేశానని ప్రెసిడెంట్ అయూబ్ చెప్పాడు.

ఆగ్నేయ ఆసియా ట్రీటీ ఆర్గనైజేషన్, సెంట్రల్ ట్రీటీ ఆర్గనైజేషన్ భారతదేశానికి ఆయుధ సహాయంచేస్తే మరి పాకిస్తాన్ వాటిలో యెందుకు చేరిందని ప్రశ్నించగా పాకిస్తాన్ బలవంతంగా కాని, గ్రుడ్డిగా కాని వాటిలో చేరలేదని, తన రక్షణకై అది అందుచేరిందని అయూబ్ తెలిపాడు

మాదేశక్షేమం కాశ్మీర్‌పై ఆధారపడి యున్నందున దానిని మేము విడువలేమని, కాశ్మీర్ లో ప్రారంభమగు నదులనుండి పాకిస్తాన్‌లో 820 లక్షల ఎకరాల సాగు జరుగుతుందని, జనాభా పెరిగిన కొద్దీ ఆ నదులనీరులో ఒక చుక్క కూడ వృథా పోనీయకుండా వుండాల్సి వస్తుందని, కాశ్మీర్ ప్రజ భావాలేమో మాకు తెలుసు గనుక దురాక్రమణ చేయు ప్రశ్నే యుండదని జనరల్ అయూబ్ అన్నాడు.

"మేము భారతదేశంతో శాంతిని కాంక్షిస్తున్నాము. ఇది రెండు దేశాలకు లాభదాయకమే. కాని భారతదేశము శాంతితోయుండ నిచ్ఛగించకున్న దాని సేన మా సేన కన్నా మూడు రెట్లు అధికముగా యుండాదాపు 88 శాతాన్ని మాతో యుద్ధానికే సిద్ధంగా యుంచినందున మరేమైన ఆయుధ సహాయము దానికి లభించిన దానిని కూడ మా కొరకే ప్రత్యేకించుట జరుగుతుంది. అట్టి సహాయము పాక్ ప్రజలకు బాధను కలిగిస్తుంది. కనుక మాకు అమెరికాతో యున్న సత్సంబంధాలకు విఘాతము కలిగే ప్రమాదముంది. భారత, పాకిస్తాన్ దేశాలు శాంతితో నున్నవారి శక్తి, మా శక్తి, మా శక్తి వారిశక్తి అనేవేను ప్రకటిస్తున్నాను" అన్నాడు జనరల్ అయూబ్.

(చివరపేజీ చూడుడు)

పాక్, అమెరికన్ అధ్యక్షుల భేటీ

వాషింగ్టన్, జులై 14

అమెరికా అధ్యక్షుడు కెన్నడితో ప్రపంచ పరిస్థితులపై మూడవ పర్యాయముగా తమ ఆఖరు సంభాషణలు జరుపుటకై పాక్ అధ్యక్షుడు మహ్మద్ అయూబ్ ఖాన్ నిన్న ఉదయం వైట్ హౌస్‌కు వెళ్ళారు.

నిన్న జరిగిన చర్చలలో కాశ్మీర్ వివాదంవల్ల పాక్-భారతదేశాల సంబంధాలు ప్రస్తావించబడి వుంటాయని, గత రెండు సమావేశాలలో బెర్లిన్, ఆగ్నేయాసియా, లావోస్, పాకిస్తాన్ రక్షణ, దక్షిణఆసియాలకు చెందిన సమస్యలు ఆర్థిక విషయాలను గురించి వారిద్దరు పరిశీలించి వుండవచ్చునని తెలుస్తున్నది.

ఉభయదేశాల అధ్యక్షులు మొన్న 90 నిమిషాపాటు ఆర్థికవిషయాలను గురించి చర్చించారట.

భారత అభివృద్ధి పథకాలకు అమెరికా అభివృద్ధి నిధి ఋణాలు

మొత్తం 243 కోట్ల 80 లక్షల రూపాయలు

మద్రాసు, జులై 14

గత మూడేళ్ళలో అమెరికా ఇండియాకు తన అభివృద్ధి ఋణనిధి (డి. ఎల్. ఎఫ్.) నుంచి మొత్తము 5.8 4 మిలియన్ల డాలర్లు 243 కోట్ల 80 లక్షల రూపాయలను అప్పుగా ఇచ్చినట్లు ఇటీవల వెల్లడి చేశారు.

రవాణాలు, యంత్ర పరికరాలు కొనుగోలు, లోహాల దిగుమతి, విద్యుచ్ఛక్తి, ఆర్థిక సంస్థలు, ఎరువులు వగైరా అభివృద్ధి పథకాలకు డి. ఎల్. ఎఫ్. అప్పులు ఇస్తారు.

భారతదేశంలో విద్యుచ్ఛక్తి శాలకు 143.1 మిలియన్ల డాలర్లు కేటాయించబడింది. దీనిలో మైసూరు రాష్ట్రంలోని శరావతీజల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు సహాయార్థం 29.9మిలియన్ డాలర్లు ఖర్చుపెడతారు.

భారతదేశానికి కేటాయించబడిన అప్పులో రెండవపెద్ద మొత్తం 18 మిలియన్ల డాలర్లు భారతీయరైలు ఆధునికం చేసి విస్తరింప జేయడానికి ఉపయోగిస్తారు. ఇక లోహాల మరియు పద్దు క్రింద ముఖ్యంగా ఉక్కుకు, మొత్తం 105 మిలియన్ డాలర్లను కేటాయించారు.

ప్రజావిశ్వాసాన్ని పొందే విధంగా కృషిచేయండి

నగర పోలీసు కైంబ్రాంచి కార్యాలయ భవనాల ప్రారంభోత్సవ సభలో ముఖ్య మంత్రి ఉద్బోధ

హైద్రాబాదు, జులై 14

ప్రజల విశ్వాసము, గౌరవము పొందేతీరులో పోలీసు శాఖవారు కృషి చేయాలని రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యపోలీసుసిబ్బందికి సలహాయిచ్చారు.

భదేమైదానం సమీపంలో రు.2.17 లక్షల ఖర్చుతో క్రొత్తగా నిర్మించబడ్డ నగర పోలీసుశాఖకు కైం బ్రాంచి కార్యాలయ భవనాలకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య యీరోజు ఉదయం పారంభోత్సవం చేస్తూ పోలీసు సిబ్బంది విధినిర్వహణలో తామునిజాయతీతోను నత్పర్తనతోను వ్యవహరించటంతో తృప్తిపడక, యీశాఖ ద్వారా రక్షణ, న్యాయము లభిస్తుందన్న భావన ప్రజలలో యేర్పడేట్లు ప్రయత్నించాలని సూచించారు.

పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. కె. నంబియార్ పోలీసు కార్యాలయాలకు మంచి భవనాలు అవసరమైవున్నాయని తెలిపిన విషయాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించి ముఖ్యముగా నగర పోలీసు కమీషనర్ కార్యాలయం ఒక పాతభవనములో వుంచబడిందని దానికి అనువయిన స్థలాన్ని సూచించే పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించగలదని వెల్లడించారు.

శ్రీకాకుళంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయానికి భవనంలేనందువల్ల అది విజయ నగరంలో వుంచబడినదని, జిల్లా కలెక్టరు కార్యాలయం శ్రీకాకుళంలోనే ఉన్నదనిచెప్పి యీ రెండు కార్యాలయాలు పరిపాలనా వ్యవహారాల సౌకర్యం దృష్ట్యా ఒకేతావున వుండవలసిన అవసరమైతయినా వున్నదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

పోలీసు శాఖాలను మంచిస్థితిలో వుంచాలని, యిటీవల జరిగిన రాష్ట్ర పోలీసు అధికారులసభలో తానుచేసిన సూచనలను ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. క్లిష్టసమస్యలను పరిశీలించి వాటిబారినుంచి శాంతిభద్రతలను పరిరక్షించుటకు నగర పోలీసుశాఖ తీసుకొంటున్న చర్యలను పేర్కొని కార్మిక, విద్యార్థి, రాజకీయ వర్గాలు చేసే ఆందోళనను సర్దుబాటు చేసేందుకు తగినంత అప్రమత్తతతో వ్యవహరించవలసిన అవసరము కలదని ముఖ్యమంత్రి అన్నారు.

యింతవరకు రాష్ట్ర అంతరంగిక వ్యవహారాల శాఖను నిర్వహించి ప్రస్తుతం మున్సిపాలిటీల శాఖను చూస్తున్న శ్రీ మందుముల నర్సింగరావు పోలీసుసిబ్బంది సంక్షేమం నిమిత్తం శ్రద్ధ తీసుకొనటమే కాక యీ ఉద్యోగుల పరిస్థితులు మెరుగు పరుచుటకు కృషిచేశారని చెప్పి ఆ యత్నకృషిని అభినందించారు ముఖ్యమంత్రి.

భవన ప్రారంభోత్సవమునకు ముందు పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ నంబియార్ ముఖ్యమంత్రికి స్వాగతం చెబుతూ నగర పోలీసుకమీషనర్ కార్యాలయానికి, భవనము నిర్మించుటకు అవసరమయినప్లానులను రూపొందించి అమోదం నిమిత్తము ప్రభుత్వానికి అందచేయటం జరిగిందని దాని నిర్మాణానికి అవసరమయ్యే సొమ్మును మంజూరు చేయవలసిందని అభ్యర్థించారు. శ్రీకాకుళం నందాలలో పోలీసు సూపరింటెండెంట్ల కార్యాలయాలకు మంచి భవన వసతి కల్పించవలసిందని ఆయన ముఖ్యమంత్రిని కోరారు.

నగర పోలీసుశాఖయొక్క కైం బ్రాంచి కార్యాలయానికిగాను యీ భవనాలు రూ. 2.77 లక్షల ఖర్చుతో నిర్మించటం జరిగిందని యీ భవనంపై మరో అంతస్తువేసే ఆలోచన కలదని దానినిమిత్తం మరోలక్ష రూపాయలు వ్యయం కాగలదని అంచనా వేయబడిందని, యిదికూడ త్వరలో పూర్తి కావడానికి ప్రభుత్వం శ్రద్ధ తీసుకొంటుందని ఆశిస్తున్నామన్నారు శ్రీ నంబియార్.

ఈ కార్యక్రమానికి హాజరయిన ప్రముఖులలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి. పాయ్, పోలీసు డిప్యూటీ, అసిస్టెంటు కమీషనర్లు పోలీసు అధికారులు మొదలయినవారు కొలరు. అతిథులకుఅల్పాహార విందుచేయబడింది.

ఆదిలాబాదులో నూలుమిల్లు స్థాపన ప్రతిపాదన

తోడ్పడవలసిందిగా ఉప ముఖ్య మంత్రికి అభ్యర్థన

ఆదిలాబాదు, జులై 14

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి మొన్న యిక్కడికిరాగా ఆయనకు స్థానికపురపాలక సంఘం పౌరసన్మానం చేసింది. ఈ కార్యక్రమానికి సుమారు 2 వేల మంది పురజనులు హాజరయినారు. వీరిలో అధికారులు, అనధికారులు కలరు. మునిసిపాలిటీ తరపున చైర్‌మెన్ శ్రీ మహాజన్ రాములు ఉపముఖ్యమంత్రికి అందచేసిన సన్మాన పత్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పేర్కొనటమే కాక పట్టణములో నూలుమిల్లును నెలకొల్పాలని కోరటం జరిగింది.

శ్రీ రంగారెడ్డి తనకు మునిసిపాలిటీ చేసిన సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆదిలాబాదులో నూలుమిల్లు యేర్పాటుచేసే విషయములో తోడ్పడగలనని చెప్పారు. మునిసిపల్ వైస్‌చైర్‌మెన్ మసూద్ అహ్మద్ ఖుర్షీద్ వందన సమర్పణ చేశారు.

లావోస్‌పైభారతదేశంచే ముసాయిదా పథకం

సమావేశంలో శ్రీకృష్ణమీనన్‌చే ప్రతిపాదన

జెనీవా, జులై 14

లావోస్ స్వాతంత్ర్యమును, ప్రభుత్వాన్ని, తాటస్థ్యమును ప్రకటించుటకు ఒకముసాయిదాపథకాన్ని భారత రక్షణమంత్రి, లావోస్ సమావేశ భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్ సమావేశములో నిన్న ప్రవేశపెట్టారు.

కృష్ణమీనన్ నిన్నటి సమావేశములో మాట్లాడుతు లావోస్ తాటస్థ్యమునకయినాసమీనిచ్చుట అన్నిటికన్నా ముఖ్యమయినదని కాని అట్టి హామీ లావోస్‌లో నిజమయిన జాతీయ ప్రభుత్వం ఏర్పడినప్పుడే సాధ్యమవుతుందని, అట్టి ప్రభుత్వం యేర్పడువరకు ముగ్గురు యువరాజుల సమావేశానంతరం జారీచేసిన ప్రకటన అమలుజరగాలని అన్నారు.

సమావేశములో ప్రవేశపెట్టిన ముసాయిదా పథకంలో ముందు ఏర్పడునట్టి లావోస్ ప్రభుత్వము తాటస్థ్య విషయమైచేయ ప్రకటనను అన్నిదేశాలు గుర్తిస్తాయని, సమావేశములో పాల్గొను దేశాలు లావోస్ స్వాతంత్ర్యమును గౌరవిస్తూ అంతరంగిక విషయాలలో జోక్యం చేసుకోకుండా యుంటాయని పేర్కొనైనది. "సమావేశ దేశాలు యేవిధంగాకూడ లావోస్ వ్యవహారాలలో జోక్యము చేసుకోవు లావోసులోకి సైన్యాన్ని కూడా అంపవు" అని ఆ ముసాయిదాలో తెలుపబడింది.

గుండ్రాతి మడుగులో దుక్క ఇనుము ఫ్యాక్టరీ

రాష్ట్రప్రభుత్వము సత్వర చర్యలు తీసుకోవాలని అభ్యర్థన

హైదరాబాదు, జులై 14

ఆంధ్రప్రదేశ్ లో ఉక్కు, ఇనుము ఫ్యాక్టరీ స్థాపనకై రాష్ట్రప్రభుత్వము తగు చర్యలు తీసుకొంటున్నదని సెంట్రల్ స్టోర్స్ పర్చేజ్ శాఖ డైరెక్టరు శ్రీ రత్నమ్ నాయకత్వములో ఒక కమిటీని ఈ ఫ్యాక్టరీ స్థాపనకు స్థలాన్ని నిర్ణయించేందుకు వేసినదని మహబూబాబాదు పంచాయత్ సమితి అధ్యక్షులు శ్రీ గ పూరి వీరయ్య ఒక పత్రికా ప్రకటనలో తెలుపుతున్నారు:

ఈ కమిటీ గుండ్రాతి మడుగులో దుక్క ఇనుమ్ఫ్యాక్టరీస్థాపనకు సిఫారసు చేసినదని తెలియవస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వము ఈ పరిశ్రమ స్థాపనకు పూనుకొంటున్నందుకు అభినందిస్తూ శ్రీ అర్. వీరయ్య గుండ్రాతి మడుగు చాలా అనువయిన స్థలమని ఇక్కడ ఇనుపరాయి పుష్కలముగా లభ్యమవుతున్నదని అన్ని సౌకర్యాలు ఈచోటలభిస్తాయని సూచిస్తున్నారు. వరంగల్ జిల్లా మహబూబాబాదు తాలూకాలో గుండ్రాతి మడుగు గ్రామము ఉన్నది. ఇది రైల్వే స్టేషన్ గూడా.

ఈ ఫ్యాక్టరీ స్థాపనకు శీఘ్రచర్యలు తీసుకోవాలని శ్రీ వీరయ్య కోరారు.

విజయవాడనుండి స్పీకర్ కాశేశ్వరరావు పోటీ

వచ్చే ఎన్నికలలో చేస్తారట

న్యూఢిల్లీ, జులై 14

ఆంధ్ర శాసనసభ స్పీకర్ శ్రీ కాశేశ్వరరావు వచ్చే ఎన్నికలలో విజయవాడ దక్షిణ నియోజక వర్గం నుండి శాసనసభకు పోటీ చేయగలనని తిరిగి స్పీకర్ పదవికి నిలబడగలనని ఇక్కడ తెలిపారు.

శ్రీ కాశేశ్వరావు నేడు ప్రధాని నెహ్రూను కలిశారు. వారం రోజుల మకాంపై ఇక్కడికి వచ్చిన వీరు కాంగ్రెసు అధ్యక్షుని ఈవరకే కలిశారు. శ్రీ నెహ్రూ తెలుగు ఉర్దూ అకాడమీ పుస్తకాల కొన్నింటిని సమర్పించుకున్నారు.

స్వీయాభ్యున్నతికై హరిజనులు ఐక్యతనుపాటించాలి

దళితజాతుల సమావేశంలో కేంద్ర ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి హితవు

నల్గొండ, జులై 14

స్వీయ అభ్యున్నతిని సాధించుటకై హరిజనులంతా ఐక్యతతో వ్యవహరించవలసిన అవసరమున్నదని కేంద్ర సమాజాభివృద్ధిశాఖ ఉపమంత్రి శ్రీ బయా సూర్యనారాయణమూర్తి పేర్కొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హరిజనులకు కల్పిస్తున్న ప్రత్యేక సౌకర్యాలు, విద్యావసతులను గురించి ఈ కులాలవారు సరిగా అవగతము చేసుకొని వాటిని వినియోగించుకొనవలసిందని ఆయన సలహా యిచ్చారు.

కేంద్ర ఉపమంత్రి శ్రీ మూర్తి ఈ నెల 12 న యిక్కడ జరిగిన దళితజాతుల సంఘ కార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహిస్తూచేసిన ప్రసంగములో యీరకా మాట్లాడుతూకొన్ని స్వార్థశక్తులు యీ కులాలకు నాయకత్వం వహించటం విచారకరమని సంఘంపేరుతో అమాయకులైన యీ కులాలవారిని వారుపయోగించుకోవడంతమార్హంకాదని హెచ్చరించారు. వచ్చే జనరల్ ఎన్నికలలో అసెంబ్లీ స్థానాలకు పోటీచేయుటకై అభ్యర్థులుగా స్వార్థరహితులైన వారిని సూచించాలని ఆయన చెప్పారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన హరిజనకులాలవారు వర్గసంకుచిత తత్వాలకు లోనుకాకుండా ఐక్యతతో కాంగ్రెసును బలపరచుటకు సంసిద్ధులై వుండాలని కేంద్రఉపమంత్రి చెప్పారు.

దళితజాతి సంఘకార్యకర్తల సమావేశానికి సంఘ అధ్యక్షులు శ్రీ జె. హెచ్ కృష్ణమూర్తి అధ్యక్షతవహిస్తూ చేసిన ఉపన్యాసములో హరిజనులకు చేసే కేటాయింపులను గురించి ప్రస్తావించారు. శ్రీయుతులు జి. అర్జున్ కుమార్, (తెలంగాణాశాఖ ప్రధాన కార్యదర్శి) జి. నరసింగరావు, ఎ ఆర్. వీరాస్వామి, శ్రీమతి సుశీలాదేవి ఎం. ఎల్. ఏ. ప్రభృతులు సభలో మాట్లాడారు.

హరిజన నాయకులు, జిల్లా అధికారులు, జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జి ఎస్. రెడ్డి, కలెక్టర్ అల్లయార్ ఖాన్ వెంటరాగా కేంద్ర సమాజాభివృద్ధి మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి నల్లగొండలోని రామగిరి దేవాలయాన్ని సందర్శించారు. అక్కడ ఆయనకు ఆలయ మర్యాదలతో దేవాలయ నిర్వాహకులు స్వాగతం చెప్పారు.

పూరీలో 70 మందికి కలరా

7గురు మరణించిన వైనం

పూరీ, జులై 14

నేడు ప్రారంభమైన పూరీ రథోత్సవాన్ని తిలకించుటకు వచ్చిన 12 గురు యాత్రికులతోసహా 70 మందికిపైగా కలరావ్యాధి సోకినవారిని గత పక్షంరోజుల్లో యిచటి అంటువ్యాధుల వైద్యాలయములో చేర్చగా ఒక యాత్రికునితోసహా మొత్తము 7 గురు మరణించారు. నేడు ప్రారంభమగుచున్న రథోత్సవాలకు యిచటికి వేలకొలది యాత్రికులు వచ్చారు ఆరోగ్యశాఖ వ్యాధి నిరోధానికై విస్తృత చర్యలు తీసుకున్నది. నిన్నటివరకు 13 వేల యాత్రికులకేగాక మరో 12వేల మందికి కలరాటీకాలు వేసుబడినవి.

సర్వ హక్కులు గోలకొండ పత్రిక వారివి

చేతిపనుల అభివృద్ధి సంఘం

ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పాలని శ్రీ వెంకటరాయుడు సూచన

హైదరాబాదు, జులై 14

ఆంధ్రప్రదేశ్‌లో శాస్త్రీయ పరిశ్రమను అభివృద్ధిపరచాలని, నారవస్తూత్పత్తిని పెంచాలని యిచట అఖిలభారత కాయిర్ బోర్డు సభ్యులు శ్రీ వెంకటరాయుడు చెప్పారు. ఈయన నగరాన్ని దర్శించేందుకై యిచటికి వచ్చాడు. ఆంధ్రప్రదేశ్ విస్తృతావకాశాలు కలిగియుండి కూడ తగు లాభము పొందుటలేదని శ్రీ వెంకటరాయుడు ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నాడు.

తాను అఖిలభారత కాయిర్ బోర్డు సభ్యులయిన తర్వాత హైదరాబాదు, విజయవాడ నగరాలలో షోరూంల నేర్పాటు చేయుటకు బోర్డు నిర్ణయించిందని, నాంపరిశ్రమకు అదనపు సహాయము చేయుటకు కూడ అంగీకరించిందని శ్రీవెంకటరాయుడు తెలిపాడు.

శ్రీ వెంకటరాయుడు కొంకి సూదుల అల్లిక ఎగుమతిదార్ల సంఘాధ్యక్షులుగా కూడ నున్నారు. లేస్ అల్లిక ఆంధ్రప్రదేశ్‌లో ఒక ముఖ్యమైన చేతిపని అని, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో వేలకొలది స్త్రీ, పురుషులకు యీ పరిశ్రమ జీవనోపాధి కలిగించుటే కాక సాలీనా రు. 15 లక్షల వరకు విదేశీ మారక ద్రవ్యాన్ని కూడ ఆర్జించుచున్నదని ఆయన అన్నారు.

చేతితో నుత్పత్తి చేసిన వస్తువుల విక్రయ సౌకర్యాలను కల్పించేందుకై ఒక చేతిపనుల అభివృద్ధి సంఘాన్ని నెలకొల్పే అవసరముందని. యీ విషయములో కేరళ, రాజస్థాన్, యితర రాష్ట్రాలు ముందడుగు వేశాయని, ఆంధ్రప్రదేశ్ కూడ అట్టి సంఘాన్ని నెలకొల్పాలని శ్రీ వెంకటరాయుడు సూచించారు.

...—

ఉస్మానియాలో ఎం. ఎ. (ప్రివియస్) తమిళము కోర్సు

హైద్రాబాదు, జులై 14

ఉస్మానియా విశ్వవిద్యాలయం 1961-62 విద్యా సంవత్సరము నుండి ఆర్ట్స్, కామర్స్ కళాశాలలో ఎం.ఎ. (ప్రివియస్) తమిళము కోర్సు నారంభించుటకు తలపెట్టినట్లు తెలిసింది. ఈ కోర్సులో చేరగోరు విద్యార్థులు నిర్ణీత ఫారములను నింపి జూలై 24 లోగా రిజిస్ట్రేషన్ ఫీజుతోసహా సమర్పించాల్సి యుంటుంది

నోటీసు

నేను హబీబ్ హసనొద్దీన్ గారికి చెందిన, ఇబ్రాహింబాగ్ గ్రామములోని సర్వే నెం: 12, 12/2 గల భూమిని 12/2 సర్వేనెంబర్‌లోని ఇంటిని ఖరీదుచేసి, అడ్వాన్సు యిచ్చి స్వాధీనము చేసుకొనియున్నాను. సదరు విషయమై యెవరికైనా యెట్టి అభ్యంతరములైనా యున్నచో నేటి నుండి పదిదినములలోగా వ్రాతమూలముగా నాకు తెలియపర్చవలెను. ఆపై వచ్చు యెట్టి ఆక్షేపణలకైనా నాకు బాధ్యత యుండదు.

(సం) అ॥ నారాయణప్రసాద్
8-3-319, యెల్లారెడ్డిగూడ,
హైద్రాబాద్.
13-7-61.

టార్పాలిన్స్
వర్షాకాల భద్రతకు లభింపగలవు
DAISY TRADING CORPORATION,
Post Box No. 3185,
BOMBAY- 3,
Gram: 'Prooftalp',
Tel. C/o. 20757

11 వ సంయుక్త వారం!
మద్రాసు సినీలేబరేటరీ సమర్పించు
జూపిటర్స్:
కత్తి పట్టిన రైతు
శ్రీ॥ ఎమ్. జి. రామ్‌చంద్రన్, పద్మిని, రాజసులోచన, నంబియార్, తంగవేలు, ఎం. సరోజ, టి మధురం.
రాహత్ విజయలక్ష్మి
ముషీరాబాద్ అమీర్‌పేట.
లు: 2-30, 6-00, 9-30 గం॥
తీరందాజ్ కరీంనగర్.
అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

ప్లవ సం॥ ఆషాఢ శు॥ తదియ పూర్తి
ఆశ్లేష రా. 7-47
ఉ. వ 7-7 మొ : 8-56 వరకు
(శాలివాహన శకము: 24-4-1883)
15-7-1961 శనివారము

"అయిదు దెఱఁగులఁ బ్రకృతిఁ బంచానన ములనను భవించు క్షేత్రజ్ఞు సత్త్వాది గుణచయంబు లీల భుజించు మహత్త్వకలితు సంశ్రయింతు మదాత్మ ప్రసత్తిఁ గోరి."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

15 జూలై 1961
శని వారము

సమాజాభివృద్ధి-వార్షిక సమావేశాలు

పంచాయతీ రాజ్య పరిపాలన ప్రారంభమైన తరువాత జరుగుచున్న సమాజాభివృద్ధిని ప్రతి సంవత్సరము సమీక్షించుకొను పద్ధతి మిక్కిలి మంచిది. ఈ పద్ధతి ప్రకారము, యీ వారము హైద్రాబాదు నగరములో అభివృద్ధి కమిషనర్ల వార్షిక సమావేశము జరిగినది. ఇందులో కేంద్ర సమాజాభివృద్ధి మంత్రివర్యులతో పాటు, రాష్ట్ర మంత్రివర్యులు, ప్లానింగ్ కమిషన్ సభ్యులు, ప్లానింగ్ కమిషన్ మాజీ ఉపాధ్యక్షులు పాల్గొని ప్రసంగించినారు. ఈ ప్రసంగాలలో ఉత్తమ సూచనలు కొన్ని చేయబడినవి. ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో మాత్రమే పంచాయతీ రాజ్యము అమలు చేయబడినది. త్వరలోనే మరొక ఆరు రాష్ట్రాలలో పంచాయతీ రాజ్య స్థాపన ద్వారా అధికార వికేంద్రీకరణ జరుగగలదు. కడమ రాష్ట్రాలలో గూడ కొంచెము ముందుగనో, వెనుకనో గ్రామ పంచాయతీలు, బ్లాకు సమితులు, జిల్లా పరిషత్తులు స్థాపితమై పని చేయగలవు. వివిధ రాష్ట్రాలలో స్థానిక అవసరాల దృష్ట్యా పరిస్థితులలో కొంత భేదము ఉన్నప్పటికిని, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్‌లలో గడించిన అనుభవము యితర రాష్ట్రాలకు ప్రయోజనకారి కాగలదని నిస్సందేహముగా చెప్పవచ్చును. అందుచేత యీ వార్షిక సమావేశాలలో జరుగు నిర్ణయాలు మిక్కిలి ముఖ్యమైనవి.

పంచాయతీ సంఘాల ప్రధాన లక్ష్యము సమాజ వికాసము. సమాజ వికాసానికి సంబంధించిన సర్వ కార్యక్రమాలకు గ్రామ పంచాయతీలు పునాదులై యున్నవి. ఈ గ్రామ పంచాయతీలలో అనుభవము గడించిన వారు క్రమక్రమముగా పార్లమెంటు వరకు వెళ్ళి, దేశ సౌభాగ్యమును దిద్ది తీర్చుటలో తమ బాధ్యతలను నిర్వహించవలసి యుండును. కాపునసే తమను పాలించుకొనుట కొరకు, గ్రామాలలోని వయోజనులు బాధ్యతల నన్నింటిని, పంచాయతీ సంఘాల ద్వారా సంస్థల పరము గావించుట జరుగుచున్నది. ఈ బాధ్యతలను నిర్వహించుటలో యీ సంఘాలు యెంతవరకు కృతకృత్యమైనవో, ప్రతి సంవత్సరము పరిశీలించుకొనవలసి యుండునని యీసభల సందర్భమున కేంద్ర సమాజాభివృద్ధి సహకార శాఖల మంత్రి శ్రీ యస్. కె. డే గారు వివరించినారు. ఈ సత్యమును మన స్థానిక పరిపాలనా సంఘాల ప్రతినిధులు గుర్తించి కర్తవ్య నిర్వహణముగా వించవలసి యుండును.

ఈ సభలలో ప్రసంగించిన ప్లానింగ్ కమిషన్ మాజీ అధ్యక్షులు శ్రీ వి.టి. కృష్ణమాచారి గారు కొన్ని ముఖ్యమైన సూచనలు గావించియున్నారు. సమాజ వికాసానికి ప్రధాన ప్రాతిపదిక వ్యవసాయోత్పత్తుల పెరుగుదల యనియు, యిందు కొరకు నీటి వనరు అభివృద్ధి, భూసార పరిరక్షణ, అడవుల పెంపకముతోపాటు, రైతులలో ఆధునిక వ్యవసాయ విజ్ఞాన ప్రచారము, సకాలములో మేలి రకపు విత్తనాల యొక్కయు, యెరువుల యొక్కయు సరఫరా మిక్కిలిఅవశ్యకములని శ్రీ కృష్ణమాచారిగారు ఉద్ఘాటించినారు. పంచాయతీ సంఘాలు యీ విషయమై తగు శ్రద్ధ దీసికొనవలసి యుండును. విత్తనాలు, ఎరువులు మొదలైనవి సరఫరా చేయు ఉద్దేశముతో స్థాపితమైన సహకార సంఘాలకు మరియు పంచాయతీ సంఘాలకు మధ్య సంబంధాలను నిర్వచించవలెననియు, యీ సంస్థలలో పని జేయు కార్యకర్తలకు తగుశిక్షణ అవసరమనియు, సహకార రంగములో సంస్థల ఆర్థిక వ్యవహారాలలో అదుపు అత్యంత ఆవశ్యకమనియు, కేంద్ర బ్యాంకులు, అపెక్సు బ్యాంకులు, యీ అదుపు విషయములో తమ బాధ్యతను పూర్వము వలెనే, యికముందు గూడ సక్రమముగా నిర్వహించవలసి యుండుననియు శ్రీ కృష్ణమాచారిగారు నొక్కి చెప్పినారు. మన కేంద్ర అపెక్సు బ్యాంకులతో పాటు సహకార, స్థానిక స్వపరిపాలనా శాఖలు యీ సంగతులను గమనించి తగు యేర్పాటులు చేయగలవని విశ్వసించుచున్నాము.

—

కెన్నడీకి అయూబ్ ఆహ్వానం

వాషింగ్‌టన్, జులై 14

పాకిస్తాన్ అధ్యక్షులు అయూబ్ ఖాన్ ప్రెసిడెంట్ కెన్నడీని తమ దేశాన్ని సందర్శించవలసినదిగా ఆహ్వానించారు. ఐతే ఇందుకు నిశ్చయముగా ఎట్టి తేదీ నిర్ణయింపబడలేదు.

—

కార్మిక సంఘం నమోదు

హైద్రాబాదు, జులై 14

మెదక్ జిల్లా, జోగిపేట గుమాస్తాల సంఘం, భారత కార్మికసంఘాల చట్టం క్రింద నమోదు చేయబడినది. ఈ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శ్రీయుతులు కాంతయ్య, పద్మా రామలింగం గారలు వ్యవహరిస్తున్నారు.

నెల్లూరులో భూముల కేటాయింపు

నెల్లూరు, జులై 14

నెల్లూరు జిల్లాలో భూముల కేటాయింపు కార్యక్రమము కూడా శీఘ్రంగా కొనసాగుతున్నది. ఇప్పటి వరకు 6,500 ఎకరాల భూమిని పంపిణీచేశారు. దీనిలో దాదాపు సగం భూమిని హరిజనులకూ, వెనుకబడిన తరగతుల వారికీ పంచారు. ఈ పథకం క్రింద ప్రత్యేక సిబ్బంది పనిచేస్తున్నది. గత నెల 30 వ తేదీన జిల్లా కలెక్టరు ఉదయగిరి తాలూకాలోని వరికుంటపాడులో 60 మందికి పట్టాలు ఇచ్చారు.

ఆదర్శగ్రామం

తోటపల్లిగూడూరు పంచాయతీ సమితిలోని పడూరు నిజంగా ఆదర్శ ప్రాయమైన గ్రామం. ఎందుచేతనంటే యీ గ్రామ ప్రజలు లైటివారి సహాయాన్ని కోరకుండా కేవలం స్వయంశక్తితో ఆపరేషన్ థియేటర్, ప్రసూతి వార్డులతో కూడిన ఒక ఆసుపత్రినీ, లక్ష రూపాయల వాటాధనముతో గ్రామీణ బ్యాంకునూ, పశువుల ప్రథమ చికిత్సా కేంద్రాన్నీ స్థాపించుకున్నారు.

ఈ ఆసుపత్రిభవన నిర్మాణవ్యయం రు. 10,000. శస్త్ర చికిత్స పనిముట్లు ఖరీదు రు. 3,000. మొదటి అయిదు సంవత్సరాలవరకు సిబ్బంది ఖర్చులు పంచాయతీ భరించింది. అంతే గాకుండా ఏటా రు. 1,000 లు విలువ చేసే మందులు కూడా సప్లయిచేసింది. ఇప్పుడు సిబ్బంది ఖర్చులు ప్రభుత్వము భరిస్తున్నది. మందులను మాత్రం పంచాయతీయే సరఫరాచేస్తున్నది ఇదేవిధంగా పశువుల ప్రథమ చికిత్సా కేంద్రం కొరకు కూడా పంచాయతీ ఏటా రు. 3,000 లు ఖర్చు చేస్తున్నది.

నిర్మాణాత్మక కృషికి ప్రజా సహకారం ఎంత ఘనముగా లభించేదీ యీ గ్రామం యొక్క బ్యాంకు చాటుతుంది. ఈ బ్యాంకువాటాధనమైన లక్ష రూపాయలు పూర్తిగా వారము రోజులలోపుగానే వసూలయ్యాయి. ఇటీవల వర్షాలుకురిసి యీ గ్రామానికి వచ్చే రోడ్డుకు పెక్కుచోట్ల గండ్లుపడినప్పుడు గ్రామయువజన క్లబ్బు సభ్యులందరూ పూనుకొని ఒకే రోజులో మొత్తము గండ్లను పూడ్చగలిగారు. ఈ పనికి వాడుకోవానికి గ్రామస్థులు సుమారు 90 బండ్లు ఇచ్చారు.

సమాజాభివృద్ధి కార్యక్రమాల వల్ల కలుగుప్రయోజనాలను గుర్తించివాటి వల్ల పూర్తిలాభం పొందడంలోకూడా పడూరు ప్రజలు ముందంజవేస్తున్నారు. ఈ గ్రామస్థులైన ముగ్గురు రైతులు వ్యవసాయ ఋణాలు పొందారు. యువజన క్లబ్బు నొకదానిని ఇక్కడ నెలకొల్పారు. ఆరుఫిల్టర్ పాయింట్లు తవ్వారు. స్పేయర్లను సేకరించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను స్థానిక రైతాంగం అవలంబిస్తున్నారు ప్రసూతి వార్డుకు అయిన వ్యయంలో సగము ఖర్చు క్రింద రు. 6,000 లు బ్లాకునిధుల నుంచి లభించాయి. భూమి పట్టాల ప్రాతిపదిక మీద విరాళాలు సేకరించబడినాయి. అందరి సహకారంతో రు. 45,000 ల వ్యయంతో ఇప్పుడు ఇక్కడ ఒక పాఠశాల భవనాన్ని నిర్మిస్తున్నారు.

— —

న్యూఢిల్లీలో జపాను వైజ్ఞానిక రచయితలు

న్యూఢిల్లీ, జూలై 14

జపానులోని ఆయా పత్రికలలో పనిచేస్తున్న జపాను వైజ్ఞానిక రచయితలు ఎనిమిది మంది క్రిందటి ఆదివారము నాడు ఢిల్లీ వచ్చారు. వీరు జాతీయ పదార్థ విజ్ఞాన ప్రయోగశాలను సందర్శించారు. దరిమిలాను వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనా శాఖ డైరెక్టరు జనరల్ ప్రొఫెసరు ఎం. ఎస్. థాకర్‌ను, జాతీయ ప్రయోగశాలల డైరెక్టర్లలో కొందర్ని, కొంత మంది ప్రముఖ భారతీయ శాస్త్రజ్ఞులను కలుసుకున్నారు.

ప్రతినిధివర్గానికి స్వాగతమిస్తూ థాకర్, జపాను విద్యార్థులు, వైజ్ఞానికులు, ఇండియాకు - భారతదేశం విద్యార్థులు, వైజ్ఞానికులు జపానుకు తరుచుగా వస్తూపోతూ ఉండాలనీ, ఉభయ దేశాలమధ్య సహకారం పెరగాలని ఆశిస్తునామనీ అన్నారు.

భారతదేశంలో ప్రాతిపదిక, ప్రాయోగికశాఖలు రెండింటిలోనూ పరిశోధనలు జరుగుతున్నాయనీ, భారతీయ పరిశ్రమలు, ప్రాయోగిక పరిశోధనా ఫలితాలను పూర్తిగావినియోగించుకుంటున్నాయనీ చెప్పారు. అతి నున్నతమైన ప్రత్యేక పరికరాలు తప్పితే తక్కిన శాస్త్రీయ పరికరాలన్నీ స్వదేశంలోనే ఉత్పత్తి అవుతున్నాయనీ చెప్పారు.

—

అగ్నిప్రమాదానికి బాలుడు ఆహుతి

విశాఖపట్నం, జులై 14

విశాఖపట్నం జిల్లాలోరాడగ్రామం శివారు అయినగొడ్డపేటలోజులై 10న జరిగిన అగ్నిప్రమాదానికి గురిఅయి ఐదేండ్ల తాళ్లపూడి నారాయణ అనే అబ్బాయి ప్రాణాలు కోల్పోయాడు.

నాగపూర్‌లో మహారాష్ట్రఅసెంబ్లీ సమావేశాలు

డా॥ ఎం. ఎస్. అనే ప్రభృతుల నిరశన దీక్ష

నాగపూర్, జులై 14

నాగపూరులో యే ర్పాటు చేసిన మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశాలను నిరసిస్తూ నాగ విదర్భ ఆందోళన సమితికి చెందిన 2 వందల మంది కార్యకర్తలు 24 గంటల నిరాహార దీక్షను సాగిస్తున్నారు.

ప్రత్యేక విదర్భ రాష్ట్రం కొరకు సమితి ఆందోళనచేస్తున్నది. ఈసామూహిక ఉపవాస దీక్షలో పాల్గొంటున్న ప్రముఖులలో డా॥ ఎం. ఎస్. అనే, యం. పి; శ్రీబిజ్‌లాల్ బియానీ, శ్రీ రాజభాను డోంగ్రే, శ్రీ వి. ఎస్. దండేకర్‌లు కలరు. ఈకార్యక్రమము యీ నెల 8 వ తేదీ నుంచి జరుగుచున్నది. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు యీనెల 14 నుంచి యిక్కడ ప్రారంభమవుతాయి.

వార్ధా, గోండియా, యోట్మల్ చాందా, బంధారా భాండారా, సోనేర్ తదితర నాగ విదర్భ ప్రాంతాలలో యిదే విధముగా ఉపవాసదీక్షలు నిర్వహించబడతాయని సమితి అధ్యక్షులద్వారా తెలుస్తున్నది.

—

3 వ నమూనాల పోటీ

బహుమతుల ప్రకటన

న్యూఢిల్లీ, జులై 14

అఖిలభారత చేతివృత్తుల సంస్థనిర్వహించిన మూడవ నమూనాల పోటీకి వచ్చిన వస్తువులను పరిశీలించి పోటీలో పాల్గొనేందుకు నగిషీ చెక్కినలోహపు సామగ్రి, ఆభరణాలను ఎన్నికచేశారు.

కలకత్తాకుచెందినశ్రీవైకుంఠనాథ్ కర్మార్కర్ పూలకుండీలపై చెక్కిన నగిషీలకు రు. 500లు, 800లు నగదు బహుమతు లిచ్చారు. ఢిల్లీకిచెందిన గ్రిగులాంమహమ్మద్ కాశ్మీరి, శ్రీ బాబూలాల్‌లకు ఇత్తడిబల్లం నమూనాకు వరుసగా రు. 500లు, రు.200లు నగదుబహుమతులిచ్చారు. పాట్నాకు చెందిన థామస్‌మల్ హార్‌హర్‌కు రు 850ల నగదు బహుమతులిచ్చారు.

న్యూఢిల్లీకిచెందిన ఆర్.సి. నరూలాకూ, పాట్నాలోని పారిశ్రామిక నమూనాలసంస్థకూ యోగ్యతాపత్రాలిచ్చారు. ఆభరణాల నమూనాలు తయారు చేసినవారికి నగదుబహుమతులు ఇవ్వలేదు.ఢిల్లీలోని నమూనాల అభివృద్ధి సంస్థకు యోగ్యతాపత్రం బహూకరించ బడింది.

.....

రాష్ట్రంలో పొగాకు పంట

హైద్రాబాద్, జులై 14

1960-61లో రాష్ట్రంలో పొగాకు పండించిన భూమివిస్తీర్ణరం 8,55,100 ఎకరాలు. నీరుటవిస్తీర్ణం 8,55,700 ఎకరాలు. గతఐదేండ్ల సగటువిస్తీర్ణం 8,79,400 ఎకరాలు. అంటేయావిస్తీర్ణం నీరుటమీద 0.17 శాతమూ,గత ఐదేండ్లసగటుమీద 6 శాతమూ తక్కువన్నమాట.

కడప, చిత్తూరు, నిజామాబాదు, మెదక్, ఖమ్మం, ఆనంతపురంజిల్లాలలోనీరుటి విస్తీర్ణమంతలో నెవేయగా, గుంటూరు, నెల్లూరు, హైద్రాబాదు, నల్లొండ, వరంగల్ జిల్లాలలో అధిక విస్తీర్ణంలోనూ, తతిమ్మా జిల్లాలలో తక్కువగానూ వేయటం జరిగింది.

తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, ఖమ్మం జిల్లాలలో ఇది ముఖ్యమైనపంట. రాష్ట్రంలో పండించే మొత్తంవిస్తీర్ణంలో 90 శాతం పైజిల్లాలదే.

విశాఖపట్నం, తూర్పుగోదావరి, అనంతపురంజిల్లాలలో అక్కడక్కడ వర్షాభావం వల్ల పంటదెబ్బతిన్నా మొత్తంమీద మిగతచోట్లపరిస్థితిసంతృప్తికరంగానే ఉంది. తూర్పుగోదావరి జిల్లాలో కొన్నిచోట్ల పురుగుపడి దెబ్బతినిపోయింది అన్నిజిల్లాలలోనూ పొగాకుకోయటం అంతా పూర్తయిపోయింది.

ఈ సంవత్సరం ఉత్పత్తి 1,15,700 టన్నులుంటుందని అంచనా. అంతకు ముందటిసంవత్సరం ఉత్పత్తి 1,17,500 టన్నులతోనూ, గతఐదేండ్ల సగటు ఉత్పత్తి 1,25,400 టన్నులతోనూ పోల్చితే యీ సంవత్సరం ఉత్పత్తివరుసగా 2.8 శాతం తగ్గినట్లు తెలుస్తుంది.

—

కోల్ కార్బొనైజేషన్ ప్రొడక్ట్స్ కమిటీ

హైద్రాబాద్, జులై 14

ఇండియన్ స్టాండర్డ్సు ఇన్‌స్టిట్యూటుకు చెందిన కోల్ కార్బొనైజేషను ప్రొడక్ట్సు నేషనల్ కమిటీ ద్వితీయ సమావేశం జులై 15నఉదయం10-30 గంటలకు హైద్రాబాదులోని ప్రాంతీయ పరిశోధనా పరిశ్రమ శాలలో జరుగుతుంది. ఈమధ్యనే పునర్నిర్మించబడిన యీసంఘం కొత్త చైర్మన్ అయినడాక్టర్ ఎస్. హుసేన్ జహీర్ అధ్యక్షత వహిస్తాడు.

మద్రాసు, కేరళ వరద బాధితులు

వైమానిక దళ సహాయం

న్యూఢిల్లీ, జులై 14

మద్రాసు, కేరళ రాష్ట్రాలలో వరద బాధితుల సహాయార్థం అవసరమైతే వినియోగించడానికి లభ్యమైన డకోటా విమానాలు వైద్య పరికరాలుగల పారాచూట్లు సిద్ధంగావుంచబడినవని బెంగుళూరులోని శిక్షణ కమేండు ప్రధాన కార్యాలయము నుంచి వచ్చిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

వరద బాధితుల సహాయంకోసం తొలి అభ్యర్థన జులై 5న రాగా హైద్రాబాదులోని వైమానికదళ కేంద్రం నుంచి ఒక విమానం కేరళకు పంపబడింది.

మూడు రోజుల తర్వాత మద్రాస్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి అత్యవసర సహాయంకోసం అభ్యర్థన రాగా బెంగుళూరు నుంచి మరొక విమానం పంపబడింది. శాంబరంలోని వైమానికదళ కేంద్రం అధిపతి గ్రూప్ కెప్టెన్ కె. యం. అగర్‌వాలా సోమవారం నాడు విమానంలో వరద ప్రాంతాలలో పర్యటించి వచ్చారు. ఒరిస్సా వరదబాధితులకు సైనిక దళాల సహాయం

ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ కటక్‌లలో వరదల నిరోధానికి కలకత్తా, పానగర్‌లనుంచి సైనిక ఇంజినీర్లు, సైనికులు, ఇంజినీరింగు పరికరాలు పంపబడ్డాయి.

ఎనిమిది వైద్యదళాలుకూడా పంపబడ్డాయి. ఆరు వైర్‌లెస్ స్టేషనులు, పూర్తిపరికరాలతోసహా పంపబడ్డాయి. ఒరిస్సా ప్రభుత్వం ఉడుపులు, కంబళ్ళు కావాలని కోరింది. అవి కాన్పూరు నుంచి భువనేశ్వర్‌కు విమానములో పంపబడ్డాయి.

—

గత ఎన్నికల్లో నెహ్రూచే ఓడింపబడిన వ్యక్తి

తిరిగి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయుటకు నిర్ణయం

అలహాబాదు, జులై 14

కానున్న జనరల్ ఎన్నికల్లో ప్రధాని శ్రీ నెహ్రూతో పోటీ చేయుటకు నిర్ణయం చేసుకున్నట్లు శ్రీ ఇందుదేవ్ ప్రకటించాడు. శ్రీ ఇందుదేవ్ స్వాతంత్ర్యసంగ్రామ సందర్భమున పెక్కు సంవత్సరాలు జైల్లో గడిపాడట. గత ఎన్నికల్లో శ్రీ నెహ్రూతో పోటీచేసి చిత్తుగా ఓడిపోయాడుకానుకమ్యూనిస్టుసిద్ధాంతాలకు కుల, వర్గ తత్వాలకు వ్యతిరేకినని శ్రీ దేవ్ ప్రకటించాడు. యే పార్టీ టికెట్ లేకుండా స్వతంత్రంగా ప్రధానితో ఆయన పోటీచేస్తాడట.

—

బిజాపూర్ దగ్గర కృష్ణలో పడవమునక

17గురు మరణించి యుంటారని అనుమానం

బెంగ్లూర్, జులై 14

బిజాపూర్ సమీపాన ఉప్పొంగి పారుచున్న కృష్ణలో ఆకస్మికంగా ఒక పడవ మునిగిపోవుటతో 8 గురుస్త్రీలు 5 గురు పిల్లలతో సహా మొత్తం 17 గురు అగుపడుటలేదని నేడిచట ఒక పోలీస్ ఉన్నతాధికారి తెలిపాడు. ఈ దుస్సంఘటన గత బుధవారము జరిగింది. పడవ ప్రమాదమునకు గురియైనపుడు అందు 89గురు వ్యక్తులు 5 ఎద్దులు యుండినవని ఆయన చెప్పారు.

—

ఉపాధ్యాయుల కొరత దృష్ట్యా వయఃపరిమితి హెచ్చింపు

పంజాబ్ ప్రభుత్వ చర్య

చండీగఢ్, జులై 14

ఈ రాష్ట్రంలో యేర్పడిన ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించుటకై ప్రభుత్వ ఉద్యోగాలలో కొత్తగా ప్రవేశించే ఆడ మగ ఉపాధ్యాయుల వయఃపరిమితిని 40, 35 సంవత్సరాలకు పెంచుతూ పంజాబ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

...—

సిలోన్‌లోని భారతీయుల సమస్యలు

సిలోన్ గవర్నర్ త్వరలో ప్రధాని నెహ్రూతో చర్చిస్తారట

కొలంబో, జులై 14

సిలోన్‌లో నున్న భారతీయుల సమస్యలను గూర్చి త్వరలో భారత ప్రధానితో సంప్రదింపులు జరుపనున్నట్లు నిన్న సిలోన్ పార్లమెంటులో గవర్నర్ జనరల్ అలివర్ గుణతిలకే చెప్పారు.

ప్రభుత్వ రవాణా సంస్థల మహాసభ

శ్రీ రాజ్ బహదూర్ ప్రారంభోపన్యాసం

శ్రీనగర్, జులై 14

ఈమధ్య ఇక్కడప్రభుత్వరవాణా సంస్థల తొమ్మిదవ మహాసభను ప్రారంభిస్తూ కేంద్ర, రవాణా కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖలో స్టేట్ మంత్రి శ్రీరాజ్ బహదూర్ ఇలా ప్రసంగించారు:

ఒక ప్రాంతం ఆర్థిక సౌభాగ్యం దాని రవాణా వ్యవస్థపై ఆధారపడి ఉంటుంది. జమ్ము-కాశ్మీరులో రైలు మార్గాలులేవు.అయినా వినోదయాత్రికులకు తగు రాకపోకల సౌకర్యాలు కల్పించడమే కాక, వడవలు, వరదలు తిండికొరత వంటి ప్రమాదాలు ఏర్పడినప్పుడు అక్కడి రవాణా వ్యవస్థ అవసరానికి ఆదుకుని ఎంతో మేలుచేస్తోంది. కొన్ని పెద్దరాష్ట్రాలలోకంటే ఇక్కడ లారీలలో పనుకు రవాణారేట్లు బస్సు ప్రయాణీకుల ఛార్జీలు తక్కువగా ఉన్నాయి. పైగా పబ్లిక్ రంగాలు రెండూఅనవసరమైనపోటీలు లేకుండా సమన్వితంగా పెరిగేట్లు చూడడం ఎలాగ అన్నది మనం ఆలోచించవలసిన ఒకముఖ్యవిషయం. రోడ్డురవాణా నిర్వహణకు ప్రత్యేక నైపుణ్యం అవసరము అని వేరే చెప్పనవసరంలేదు. మీ అన్యోన్య సంప్రతింపులవల్ల ప్రతి రవాణా సంస్థ ప్రయోజనం పొందిందని నావిశ్వాసం జాతీయం చేయబడిన రవాణా సంస్థలలోయజమాని కార్మిక సంబంధాలు సామరస్య పూరితంగా ఉండడం ముదావహమైన విషయం.

రోడ్డు రవాణాఉద్యోగుల నిమిత్తం కేంద్ర శిక్షణ, పరిశోధన సంస్థను నెలకొల్పాలని మీరు లోగడ చేసిన నిర్ణయాన్ని త్వరలో అమలు జరపడానికి గట్టిగా ప్రయత్నించగలం. ఉమ్మడి అవసరాలను తీర్చుటానికై ఉత్పత్తి చార్లతోను సరఫరా చార్లతోను సమష్టిగా బేరాలుచేయడంకోసం సప్లయిలు కాంట్రాక్టుల స్థాయీసంఘాన్ని నియమించడం చాలా సంతోషించతగ్గవిషయం వివిధ ప్రభుత్వరవాణా సంస్థల నిర్వహణకు సంబంధించిన వివరాల వార్షిక సమీక్షలను ప్రచురించాలన్న మీసూచన కూడా ఆమోద యోగ్యమైనది.

నియోగి కమిటీ దాని నివేదికను గురించి ప్రస్తావిస్తూ,వచ్చే 10 ఏళ్ళలో మన రవాణా సంస్థ ఎంతగానో అభివృద్ధి చెందడం అవసరమనీ, రైల్వేలు ప్రభుత్వ రోడ్డు రవాణా సంస్థలమధ్య హానికరమైన పోటాపోటీలు ఏర్పడిన సందర్భాలలో ఎప్పటికప్పుడుతాత్కాలిక చర్యలు మాత్రమే తీసుకుంటూ ఉండడం మంచిదికాదని నియోగి కమిటీ అభిప్రాయపడిందనీ, యీ కమిటీ అంతిమనివేదిక అందినతర్వాత వాస్తవికమైన సమన్వితమైన రవాణా విధానాన్ని రూపొందించగలమనీ ఆయన అన్నారు. ప్రభుత్వ రవాణా సంస్థలచే పథకాల తయారీ నిర్వహణ సుకరం అయేటట్టు మోటారు వాహనాల చట్టాన్ని సవరించాలన్న అంశం చర్చనీయ ప్రణాళికలో ఉందనీ, ఇది చాలా ముఖ్యమైన అంశమనీ, శ్రీ రాజ్‌బహదూర్ అన్నారు.

ఇండియన్ రైల్వే కాన్ఫరెన్సు అప్రోసియేషను సమూనాలలోప్రభుత్వ రవాణా సంస్థలకు ఒక శాశ్వత వ్యవస్థనుఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనపై అభిప్రాయాలుతెలుపవలసిందిగా ఆయన సభ్యులను కోరారు.

రవాణా సంస్థల నిర్వహణలో రేడియో కంట్రోలును ప్రవేశపెట్టాలనే ప్రతిపాదన కూడా చర్చనీయాంశాలలో ఉందనీ యీప్రతిపాదన ఎంత వరకు ఆచరణ సాధ్యం అన్నది పరిశీలించవలసి ఉంటుందనీ అన్నారు.

—

ఢిల్లీ "ఆంధ్రసమితి" ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జులై 14

ఢిల్లీలో నానాటికి పెరుగుతున్న ఆంధ్రుల సాంస్కృతిక కళాత్మకమైన అవసరాలను తీర్చేందుకు ఇటీవలనే ప్రారంభింపబడిన "ఆంధ్రసమితి" ప్రథమ సమావేశం జులై 8 వ తేదీ సాయంత్రం "నార్తు అవెన్యూ" పార్లమెంటు సభ్యుల క్లబ్‌లో జరిగింది. కన్వీనర్ శ్రీ టి. వెంకట్రామయ్యగారు సమితి ఆశయాలను గూర్చి వివరించి చెప్పారు. తర్వాత రేడియో గాయకురాలు శ్రీమతి యం. రంగాచారి శాస్త్రీయ సంగీతం, జానపద గేయాలు పాడి శ్రోతల నానంద పరవశుల జేశారు. ఆమెపాటల కనుగుణంగా, స్థానిక ప్రసిద్ధ కళాకారులు శ్రీ హరిగడేశ్ వయోలిన్, శ్రీ కె. సి. కృష్ణన్ మృదంగం వాయించారు.

తదుపరి చిత్తూరు నివాసినియైన కుమారి శోభన (ఢిల్లీ నాట్య కళాలయం) ప్రదర్శించిన భరత నాట్యం కార్యక్రమానికెంతో శోభ నిచ్చింది. సుశిక్షితమయిన ఆమె నాట్య పద్ధతి

నల్గొండ జిల్లాపరిషత్తు సమాజాభివృద్ధి స్థాయీసంఘం

గత సంవత్సర అభివృద్ధి సమీక్ష: 61-62 కార్యక్రమ నిర్ణయం

నల్గొండ, జులై 14

నల్గొండ జిల్లా పరిషత్తు, సమాజ అభివృద్ధి స్థాయీసంఘం జిల్లాకలెక్టర్ శ్రీఅల్లాయార్ ఖాన్ అధ్యక్షతన ఈ మధ్య సమావేశమై 1961 జూన్ వరకు సమాజాభివృద్ధి బ్లాకులు సాధించిన అభివృద్ధిని సమీక్షించి 1961-62 కార్యక్రమాన్ని ఆమోదించింది.

గత సంవత్సరం 1266 మణుగుల మేలురకం వి

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

పీస్‌వర్క్ టెండర్ నోటీసు

దిగువ పనులకు సూపరింటెండింగ్ ఇంజనీర్ కన్‌స్ట్రక్షన్, తెలంగాణ ఎ. పి. ఎస్. ఇ. బి. 7-1-29 "మోనాక్ ఉస్మాన్" అమీర్‌పేట్, హైదరాబాద్-16 అడ్రసుకు స్పెసిఫికేషన్ నెం.....టెండర్ కు..... పేర్కొని సీల్డు టెండర్లు కోరబడు చున్నవి:

క్రమ సంఖ్య	పని పేరు	స్పెసిఫికేషన్ నెం.	స్పెసిఫికేషన్ ఖరీదు	టెండరు అంగీకరించుటకు ఆఖరి తేది	టెండరు నెంటు వెల్కించ వలసిన డిపాజిట్ సొమ్ము
1.	(ఎ) పవర్ హౌస్, (బి) పంప్ హౌస్‌తో ఆయిల్ స్టోరేజి ట్యాంకుల యేర్పాటు. (సి) హైదరాబాద్ (సికింద్రాబాద్) తిర్మల్‌గిరివద్ద సెంట్రల్ డీసెల్ స్టేషన్‌నందు పంప్ హౌస్‌తో కూలింగ్ వాటర్ పాండ్స్ నిర్మాణము.	సి 10/61-62	రు. 5-10	2-8-61	రు. 2,200/-
2.	సనత్‌నగర్ రైల్వే స్టేషన్ మరియు హైదరాబాద్ మింట్ రైల్వే సైడింగ్‌నుండి అమీర్‌పేట కన్‌స్ట్రక్షన్ స్టోర్స్‌కు, స్టోర్స్ వస్తువుల రవాణా.	ఎస్ ఇ/సి18/ 61-62	రు. 2-04	2-8-61	రు. 260/-

చీఫ్ అకౌంటెంట్‌కు టెండర్ స్పెసిఫికేషన్ ఖరీదు మణియార్డరు ద్వారా పంపితే పోస్టల్ మణియార్డరు రసీదు లేక నగదు చెల్లించితే నగదు రసీదు పంపించే యెడల స్పెసిఫికేషన్ వివరముల పొందవచ్చును.

చెక్కులు, పోస్టల్ ఆర్డర్లు, తపాలా బిళ్ళలు అంగీకరించబడవు. స్పెసిఫికేషన్‌కు చెల్లించిన డబ్బు వాపసు యివ్వబడదు

(సం.) ఒ. తిమ్మయ్య
సూపరింటెండింగ్ ఇంజనీర్
కన్‌స్ట్రక్షన్: హైదరాబాద్.

టెలిఫోన్ నెం: 2420
గ్రామ్: "తెలంగర్"

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పబ్లిక్ వర్క్స్ శాఖ
ఎలక్ట్రికల్ ఇంజనీర్ (జనరల్)
కార్యాలయం, ఆంధ్రప్రదేశ్,
హైదరాబాద్.

టెండర్ ప్రకటన

పని పేరు	అంచనా మొత్తం	కంట్రాక్టు మొత్తం	2½ శాతం బయానా ధనం డిపాజిటు
హైదరాబాద్ చందూలాల్ బారాదరీలోని పారిశ్రామిక ఎస్టేట్‌లో 4 'బి' నమూనా 6 'సి' నమూనా, 8 'డి' నమూనా ఫ్యాక్టరీలకు విద్యుద్దీపాలు మొదలైన వాటిని అమర్చుటం.	రు. 52,710	రు. 44,800	రు. 1,108

కంట్రాక్టుయొక్క ఇతర షరతులనూ, టెండర్ పట్టీల ప్రతులను హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ పి. డబ్ల్యు. డి. ఎలక్ట్రికల్ ఇంజనీర్ (జనరల్) కార్యాలయంనుంచి పొందవచ్చును. అందుకుగాను పట్టీల ఖరీదు క్రింద రు. 10-20 న. పై.లకు ఏదైనా ప్రభుత్వ ట్రెజరీలో పి. డబ్ల్యు. డి. చెల్లింపులు 8 ఇతర చెల్లింపులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ "పి. డబ్ల్యు. డి. ఎలక్ట్రికల్ ఇంజనీర్ (జనరల్) డివిజన్ ఖాతాకు వసూళ్ళు" అనే పద్దుకు జమకట్టి చలానుతీసుకొని దానిని పై కార్యాలయంలో దాఖలు చేయవలెను.

సీలుచేసిన టెండర్లను యీ క్రింద సంతకం చేసినవారు 1961 ఆగస్టు 4వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు స్వీకరించి అదే రోజున వాటిని తెరుస్తారు.

టెండరు పట్టీలు 1961 ఆగస్టు 3వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు విక్రయించ బడతాయి.

గమనిక:- టెండర్ పట్టీలను కొనునప్పుడు ఆదాయపుపన్ను క్లియరెన్స్ సర్టిఫికెటును దాఖలు చేయవలెను.

(సం.) (ఎం. ఏ. సత్తార్)
ఎలక్ట్రికల్ ఇంజనీరు (జనరల్) హైదరాబాద్.

ఇంపైన 4 వ సంయుక్త వారం!



బి. ఆర్. ఫిలిమ్స్ వారి:

కానూన్

తా: అశోక్‌కుమార్, రాజేంద్రకుమార్, నందా, జీవన్, మహమూద్, నానాపాల్సీకర్.

జమ్ ఖుద్ — అజంతా
(పూర్తి ఎయిర్‌కండిషన్డు థియేటర్)
హైదరాబాద్. సికింద్రాబాద్

రెండు థియేటర్లలో నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

జమ్‌ఖుద్‌లో ఆదివారం 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

ఆటల వేళల్లో అడ్వాన్స్ బుకింగ్.

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

నిజామాబాదులో కలరా పరిస్థితి

185 మందికి సోకగా 25 మంది మృతి

(మా. వి.)

నిజామాబాద్, జులై 14

నిజామాబాద్ పట్టణములో కలరా తగ్గుముఖము పట్టినట్లు కనిపించినది కాని మళ్ళీ జులై 7, 8, 9,ల్లో అవ్యాధికి ఒక్కొక్కరు మరణించారు. జత్యాపూరు గ్రామములో కలరావల్ల ఒకరు మృతి పొందినట్లు వార్త చేరినది.

ఈ మాసము 10వ తేదీ వరకు మొత్తము 185 మందికి ఈ వ్యాధి సోకింది. అందు 25గురు మృత్యువువాత బడ్డారు.

ఎల్లారెడ్డి ఉన్నతపాఠశాల విద్యార్థిసంఘ ఎన్నికలు

ఎల్లారెడ్డి ఉన్నతపాఠశాలవిద్యార్థుల సంఘము ఎన్నికలలో ఈదిగువ కార్యవర్గము ఎన్నుకోబడినది. అధ్యక్షులు శ్రీ జి. గోపాల్ రెడ్డి, కార్యదర్శి శ్రీ టి. శంకరయ్య, ఉపకార్యదర్శులు శ్రీయుతులు ఎ నారాయణ, ఎల్. రవీందర్, డి కిష్టయ్య, జమీరొద్దీన్, యస్. వెంకటేశం, కె. మల్లయ్య, ఉదయసింగ్, టి. రాములు.

భీమ్‌గల్ పాఠశాలలో 10వ తరగతి ప్రారంభము

ఆర్మూరు తాలూకా భీమ్‌గల్ లో జిల్లాపరిషత్తు కార్యదర్శి శ్రీ ఇబ్రాహీం అలీఖాన్ 10వ తరగతి ప్రారంభించారు. సభలో భీమ్‌గల్ పంచాయత్ సమితి అధ్యక్షులు శ్రీ సుదర్శన్ రావు, స్థానిక విద్యాకమిటీ అధ్యక్షులు శ్రీహనుమంతరావు, బి. డి. ఓ శ్రీ బాలాప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ అబ్దుస్సలాం ప్రసంగించారు.

గంధారి రివెన్యూ సర్కిల్‌లోని భూములు

ఎల్లారెడ్డి తాలూకాలో నున్న గంధారి రివెన్యూసర్కిల్‌లోని భూములను పట్టాలు చేయుటకు ప్రభుత్వము అనుమతి ఇచ్చినది. ఈ భూములు బీద ప్రజానీకానికి అందుబాటులో లేవని, భూమి ఉన్న భూస్వాములకే లభించుచున్నదని యీ ప్రాంతము ప్రజలు తాలూకా కాంగ్రెసు వారికి మొరబెట్టుకున్నారని తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ లక్ష్మగౌడు మావిలే ఖరికి తెలియ జేశారు.

జిల్లా పాఠశాలలో 7వ తరగతి ప్రారంభం

నిజామాబాదు పట్టణములో జిల్లా ప్రాథమిక పాఠశాలలో యీసంవత్సరమునుండి 7వ తరగతి ప్రారంభించబడినది.

కొండాపురంలో యువజన కాంగ్రెసు మహాసభ

కామారెడ్డి తాలూకాలో నున్న కొండాపురం గ్రామములో యువజన కాంగ్రెసుసభకు జులై 8నబిక్కనూరు మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. నాగభూషణం అధ్యక్షత వహించగా శ్రీ కె బాల్ లింగం ప్రారంభించారు. మండల కాంగ్రెసు కార్యదర్శి శ్రీ భూమాచారి యువజన కాంగ్రెసు నియమావళి, యువజనులు అభివృద్ధికార్యక్రమంలో పాల్గొనవలసిన పాత్రగురించి చెప్పారు. శ్రీయుతులు బాల్ లింగం, యస్. నాగభూషణంగుప్త ప్రసంగించారు. తదుపరి ఈ క్రింది కార్యనిర్వాహక వర్గము ఎన్నుకొనబడినది. ప్రధాన కార్యదర్శి శ్రీ యం. వెంకయ్య, కార్యదర్శి శ్రీ కొండనాగయ్య, కోశాధికారి శ్రీరామలింగం మరియు కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు రాంచంద్రయ్య, యస్. రాజమల్లయ్య, యస్. కాశయ్య, దుర్గం నారాయణ, గొల్లసిద్దయ్య, యస్. నారాయణ, సాదెలింగయ్య, కమ్మరి నరహరి.

...—

అమెరికానుండి సైనిక పరికరాల కొనుగోలు

ప్రధాని నెహ్రూ ప్రకటనపై వైట్‌హౌస్ ప్రతినిధి ప్రస్తావన

వాషింగ్‌టన్, జులై 14

భారతప్రభుత్వము అమెరికానుండి సైనిక పరికరాలను చాలా దినాలుగా కొంటున్నదనీ ఇతర దేశాలకు అమెరికా ఇస్తున్న సైనిక సహాయమునుండి ఇది భిన్నమైనదనీ అమెరికా స్టేట్ శాఖ నేడు ప్రకటించింది.

భారత ప్రధాని శ్రీ నెహ్రూ జబల్పూరు ప్రసంగములో ఇండియా ఎవరినీ సైనిక సహాయము కోరలేదనీ ఎవ్వరూ ఇవ్వలేదనీ అయినా ఇండియాకు లభిస్తున్న ఆర్థిక సహాయాన్ని చూసే అయూబ్ ఖాన్ అక్కసు వెళ్ళబోసుకుంటున్నాడనీ కావించిన వివరణను వైట్‌హౌస్ ప్రతినిధి లింకన్ వైట్ నేడు ప్రస్తావించాడు.

అమెరికానుండి ఇండియా సైనిక పరికరాలు చాల దినాలుగా కొంటున్నదనీ అయితే ఇది గ్రాంటు పద్ధతిని లభించే పరికరాల సహాయముకన్న భిన్నమైనదనీ ఆతడన్నాడు.

మహబూబ్‌నగర్‌లో నాయీబ్రాహ్మణ సభ

హైదరాబాద్, జులై 14

ఈనెల 7, 8 తేదీలలో ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణసభ అధ్యక్షులు ఎమ్. జానకీరామ్ నాయకత్వములో ఒక ప్రతినిధివర్గం మహబూబ్‌నగర్ వెళ్ళింది జిల్లా నాయీబ్రాహ్మణసభ అధ్యక్షులు నర్సప్ప అధ్యక్షతన 7వ తేదీన సర్వసభ్య సమావేశము జరిగింది. దీనికి మహబూబ్‌నగరము మరియు అజిల్లాతాలూకాల నుండి పలువురు హాజరయినారు.

జిల్లాసంఘకార్యకలాపాలను కార్యదర్శి బాలప్ప సమీక్షించారు. శ్రీ ఎం. జానకీరామ్ ఈ సందర్భముగా ప్రసంగిస్తూ ఈకులజుల అభివృద్ధికి పాటుపడాలని ఇది వెనుకబడిన తరగతుల వారంతా కలసి అభివృద్ధిని పూరించుకోవడానికి కృషిచేయవలసిన సమయమని తెలిపారు

కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి పి. రామయ్య ప్రసంగిస్తూ నాయీబ్రాహ్మణులు తమపిల్లలను చదివించాలని విద్యలేనిది ఈ రోజుల్లో ప్రయోజనం లేదన్నారు.

మహబూబ్‌నగర్ కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యుడు హసన్ మహ్మద్ పహల్వాన్ మాట్లాడుతూ కులసంఘాలు ఆర్థిక అభివృద్ధి సాధనకు కృషిచేస్తూ ఉన్నవని అందువల్ల అనిట్టి ప్రమాదాన్ని తెచ్చిపెట్టడము లేదన్నారు. వీటికి అన్ని విధాల సహాయ మివ్వాలని అప్పుడే జాతి అభివృద్ధి చెందగలదని సూచించారు.

ఇంకా శ్రీ రాజయ్యగూడా మాట్లాడారు. తర్వాత స్థానిక రేడియో ఆర్టిస్టులు నాదస్వర వాద్యాన్ని వినిపించారు. తర్వాత యీ క్రింది తీర్మానములు చేయబడినవి:

నాయీబ్రాహ్మణ సంఘము తన కులమువారిలోగల వ్యక్తుల పతనావస్థ దృష్టియందుంచుకొని వారి అభివృద్ధికై అన్నిరంగాలలో కృషి సలుపవలయునని తీర్మానించనైనది.

సామాజిక మైన సాంస్కృతిక కార్యక్రమములతోపాటు విద్యార్థులకు విద్యాభ్యాసమునకు గ్రంథాలయమునకు ప్రయోజన పాఠశాలకు నిర్మాణాత్మకమైన సమూహిక కార్యక్రమముల నిర్వహణకై 500 గజాల స్థలమును ఇప్పించవలసినదిగా స్థానిక మునిసిపాల్టీవారిని కోరుచు మరో తీర్మాన మామోదింపబడింది

ఆర్థికముగా ఈకులమువారు వెనుకబడి యున్నందువలన వృత్తిపన్ను ఇచ్చుటలో ఇబ్బంది కలుగుచున్నది. కావున స్థానిక పురపాలకసంఘంవారు వృత్తిపన్నుమాఫీచేయవలయునని ఈ సమావేశము అర్థించుచున్నది.

మద్రాస్ ప్రభుత్వమువారు నాయీబ్రాహ్మణజాతి చాలా వెనుకబడిన జాతిగా పరిగణించి వారికి తగిన వసతి కల్పించినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఈజాతివారినిగూర్చి తగిన వసతుల కల్పించవలయునని తీర్మానించనైనది.

జిల్లాలో నాయీబ్రాహ్మణ జాతి స్థితిగతులగూర్చి తెలుపుతూ వారి అభివృద్ధికై కొన్ని సూచనలు ఇస్తూ ప్రముఖుల ఉపన్యాసానంతరము పి. బాలప్పగారి కృతజ్ఞతానంతరం సమావేశము ముగిసినది.

—

ఆదిలాబాదుజిల్లాలో పరిశ్రమలు

అభివృద్ధి పరచేందుకై

IV వ ప్రణాళికలో 18.45 లక్షల కేటాయింపు

ఆదిలాబాద్, జులై 14

తృతీయప్రణాళికాకాలంలో లఘు పరిశ్రమలు, పారిశ్రామిక క్షేత్రము, చేతిపనులు, పారిశ్రామిక సహకార సంఘాలను అభివృద్ధిపరచేందుకై ఆదిలాబాదుజిల్లాకు రు 18.45లక్షలు కేటాయించబడినవి. ఆదిలాబాద్ వాణిజ్య పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ మిర్జా అబ్దుల్ హసన్ ఈ విషయాన్ని ప్రకటిస్తూ కోతకోయుటకు, సీజనింగ్‌కు వుపయోగపడునట్టి ప్లాంటుయొక్క టి రు 3 లక్షల వ్యయంతో ఆదిలాబాదులో ఏర్పాటు చేయుటకు గూడ తలపెట్టబడిందని చెప్పారు. నిర్మల్‌లో ఒక ప్రయివేటు పారిశ్రామిక క్షేత్రం, చెన్నూర్‌లో టస్సారు సీడ్ స్టేషన్ తృతీయ ప్రణాళికా పథకాలలో చేర్చబడినవని ఆయన అన్నారు.

...—

ఢిల్లీలో అఖిలభారత మద్యనిషేధవాదుల సమ్మేళనం

న్యూఢిల్లీ, జులై 14

తృతీయ పంచవర్ష ప్రణాళిక ఆసాంతానికి దేశవ్యాప్తంగా మద్యనిషేధం అమలుపరచే కార్యక్రమము పూర్తిచేయాలన్న ప్రతిపాదనను పరిశీలించుటకు అఖిలభారత స్థాయిలో మద్యనిషేధ సమ్మేళన మొకటి వచ్చే సెప్టెంబర్ 2,3 తేదీలలో యిక్కడ మద్రాసు హోంమంత్రి శ్రీ యం. భక్తవత్సలం అధ్యక్షతన జరుగుతుంది. కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి సమ్మేళనాన్ని ప్రారంభిస్తారు. ఈకార్యక్రమానికి వందమంది ప్రతినిధులు హాజరవుతారని అంచనా వేయబడుచున్నది.

ఇరాక్‌కు రాష్ట్రపతి, ప్రధానుల అభినందన సందేశాలు

న్యూఢిల్లీ, జులై 14

ఇరాక్ జాతీయ దినోత్సవ సందర్భంగా రాష్ట్రపతి ఇరాక్ అధ్యక్షునకు, భారత ప్రధాని ఇరాక్ ప్రధాన మంత్రికి ఈక్రింది అభినందనసందేశాలు పంపారు.

రాష్ట్రపతి సందేశం

"మీ దేశ జాతీయ దిన వార్షికోత్సవ సమయంలో మీకు మీ ద్వారా ఇరాక్ రిపబ్లిక్ ప్రభుత్వానికి మీ ప్రజలకూ భారతప్రభుత్వం తరపునా, భారత ప్రజల తరపునా, నాతరపునా హార్దిక అభినందనలు. మీకు సౌఖ్య సంక్షేమాలుచేకూరాలనీ, మీ ప్రజలు నిరంతర భాగ్య వైభవాలతో పురోగమిస్తూ వర్ధిల్లాలనీ మా గాఢమైన ఆకాంక్ష".

ప్రధాని సందేశం

"మీ దేశ జాతీయ దినోత్సవ శుభ సమయంలో మీకు భారత ప్రభుత్వంలోని నా సహచరుల తరపునా, నాతరపునా హృదయ పూర్వకాభినందనలు. మీకు సౌఖ్య సంపదచేకూరాలనీ మీ ప్రజలు ప్రగతిమార్గంలో నిరంతర భాగ్య సంపదలతో వర్ధిల్లాలనీ మా గాఢమైన ఆకాంక్ష".

ఫ్రాన్సుకురాష్ట్రపతిఅభినందనలు

ఫ్రాన్సు జాతీయ దినోత్సవ సందర్భముగా రాష్ట్రపతిడాక్టర్ రాజేంద్రప్రసాద్ ఫ్రాన్సు రిపబ్లిక్ అధ్యక్షునకు యీ క్రింది అభినందన సందేశము పంపారు:

"మీ దేశ జాతీయ దినోత్సవ శుభ సమయంలో మీకు, మీద్వారా ఫ్రాన్సు ప్రభుత్వానికీ, ఫ్రాన్సు ప్రజలకూ భారత ప్రభుత్వం తరపునా, భారత ప్రజల తరపునా, నాతరపునా, హృదయపూర్వకాభినందనలు. మీకు సౌఖ్యసంపద చేకూరాలనీ, ఫ్రాన్సు ప్రజలు ప్రగతి మార్గంలో నిరంతర భాగ్యవైభవాలతో వర్ధిల్లాలనీ మా గాఢమైన ఆకాంక్ష".

రాజాజీవృత్తిపన్ను వివాదం

సుప్రీంకోర్టులో అప్పీలుకు అనుమతి

మద్రాస్, జులై 14

భారత దేశానికి ఆఖరు గవర్నరు జనరల్‌గా వ్యవహరించినందుకు తనకు కేంద్ర ప్రభుత్వం యిస్తున్న ఉపకార వేతనమునకు వృత్తిపన్ను చెల్లించాలని మద్రాస్ మునిసిపల్ కార్పొరేషన్ జారీ చేసిన నోటీస్‌ను పురస్కరించుకొని మద్రాస్ హైకోర్టులో శ్రీమాన్ చక్రవర్తుల రాజగోపాలాచార్యులవారు యీ పన్నును మాఫీచేయాలని మద్రాసు హైకోర్టులో వేసిన దావా సందర్భంలో కోర్టు యిచ్చిన వ్యతిరేక తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీలుచేయుటకై ఆయన యీకోర్టులో దాఖల్ చేసిన పిటిషన్ విచారించి హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీలుచేయుటకు అనుమతిస్తూ న్యాయమూర్తులు తీర్పు చెప్పారు.

రాజాజీ గవర్నర్ జనరల్ వార్షిక ఉపకార వేతనముగా కేంద్రప్రభుత్వం నుంచి తీసుకొంటున్న రూ. 15 వేలపై అర్థ సంవత్సరానికి రూ. 550 లు చెల్లించాలని నగర మున్సిపల్ కార్పొరేషన్ నోటీసు జారీచేయటంజరిగింది ఈ సందర్భంలో తాను మద్రాసులో యెలాంటి ఉద్యోగము చేయుటలేదని దీని దృష్ట్యా తనను యీ పన్నునుంచి మినహాయించ వలసిందని కోరుతూ ఆయన కొన్నాళ్ళక్రితం మద్రాసు హైకోర్టులో రిట్ పిటిషన్ పెట్టటము దానిపై కోర్టు వ్యతిరేక తీర్పు యివ్వటం తటస్థించింది. ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీలు చేయుటకు అనుమతించవలసిందని రాజాజీ యిటీవలపిటిషన్ దాఖల్ చేశారు ఈ పిటిషన్‌ను పరిశీలించిన న్యాయమూర్తులు శ్రీ రామచంద్ర అయ్యర్ పి. రామకృష్ణన్ యీ కేసులో తగిన బలమున్నదన్న అభిప్రాయాన్ని తమ తీర్పులో పేర్కొన్నారు.

...—

శ్రీ ఎస్.ఎన్. వాంఛూ

ఇనుము, ఉక్కుశాఖ కార్యదర్శి ఉద్యోగానికి మార్పు

న్యూఢిల్లీ, జులై 14

శ్రీ ఎస్.ఎన్.వాంఛూ ఐ.సి.ఎస్. కేంద్ర ప్రభుత్వ ఉక్కు, గనులు, ఇంధనముల మంత్రిత్వశాఖలోని ఇనుము, ఉక్కుశాఖ కార్యదర్శి పదవిలో చేరారు. ఈయన ఇంతకు ముందు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖలోని ఖర్చులశాఖ కార్యదర్శిగాఉండేవారు.

ఇప్పటి వరకు ఉక్కు. ఇనుము శాఖ కార్యదర్శిగా ఉంటూ వచ్చిన శ్రీ ఎస్. భూతలింగం ఇకముందు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖలో శ్రీ ఎస్. ఎన్. వాంఛూ స్థానంలో కార్యదర్శిగా పనిచేస్తారు. శ్రీ భూతలింగం కొత్త పదవిలోచేరే ముందు కొద్ది రోజులపాటు సెలవు పెట్టారు.

వాణిజ్య వ్యాపారాలు.

మెసర్స్ కల్వ సూర్యనారాయణ
ఉస్మాన్‌గంజు కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైదరాబాద్, జులై 14
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్లు బియ్యం	56-50 61-00
గుజ్జులు ,,	61 00 68.00
నెం. 19 నెంబర్లు	58-00 62-00
దొడ్డు బియ్యం	55-00 56-50
గర్కులు	54-00 55-00
వానకరాంలు	61-00 68-00
బంగారుతీగెలు	64 00 67-00
గొట్టెబియ్యం	52 00 53 00
24 నెంబర్లు	64.50 66 50
స్.ఎ కె. కె. బియ్యం	64 00 66.50
కొత్తసాంబర్లు	68 00 74 00
పాతసాంబర్లు	66-00 76-00
కుసుమబియ్యం	60 00 61-50
పచ్చజొన్నలు	82-00 84-00
పచజొన్నలు	88-00 86-74
తెల్లజొన్నలు	88-00 41-00
పసుపు	120-00 124-00
కందులు పెద్దవి	40-00 48-00
కందులు చిన్నవి	85-00 87-00
మినుములు	52.00 57-00
సెనగలు	43 00 47.50
పెసలు	55-00 58 00
పులవలు	86-00 87-00
బెల్లం	24.00 42-00
మిరపకాయలు	86-00 125-00
చింతపండు	70-00 95-00
వుల్లిగడ్డ	20-00 25-80
యెల్లిగడ్డ	46-00 70-00
తెల్ల నువ్వులు	125-00 140-00
ఆముదాలు	70-00 72-00
ధనియాలు	88 00 91-00
కుసుమలు	52-00 56-00
యిలాతిపల్కు-పెద్దది	119-00 128-00
యిలాతికాయ నం॥18	82-00 90-50
బన్సి గోధుమలు	56 00 60-00
శర్బతి గోధుమలు	50-00 56-00
పత్తిగింజలు	81-00 87-00
కందిపప్పు	57-00 59-00
కందిపప్పు చిన్నది	52-00 54-00
సెనగపప్పు	48-00 55-00
మినుపపప్పు	74-00 73.50
పెసరపప్పు	70-00 76-00
పల్కునూనె 10 కిలో	22-50 22-62
కల్నిపిండి	2"-00 24-25
అనుములు	26-00 44-00

ఈప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరకులు పంపవచ్చును తెప్పించుకోవచ్చును.

—

రాజ్యాంగంలో కల్పించిన రక్షణలు

అమలుపరచాలని వెనుకబడిన తరగతుల సంఘ తీర్మానం

హైదరాబాద్, జులై 14

షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందినవారి ప్రమోషన్లకై పదవులను పత్యేకిస్తూ రైల్వే అధికారులు జారీ చేసినసర్క్యులర్ ను కేంద్రదేశీయాంగ మంత్రిత్వము రివైజ్ చేయనంకల్పించుటకు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం తీవ్రంగావిమర్శించింది.

మొన్నయిచ్చట సమావేశమైన వెనుకబడిన తరగతుల సంఘ స్థాయీ సంఘసమావేశం వెనుకబడిన తరగతులకు రాజ్యాంగంలో కల్పించిన రక్షణల నమలు పరచుటలో వెనుదీయరాదని, ప్రధాని వెనుకబడినతరగతుల అభివృద్ధి నిరోధానికి యెట్టిచర్యా తీసుకోరనే ఆశాభావం ప్రకటిస్తూఒక తీర్మానం చేయబడింది.

—

ఆంధ్రప్రదేశ్ దివ్యజీవన సంఘం

27నుండి మూడు రోజులపాటు 5వ వార్షిక సమావేశం

హైదరాబాదు, జులై 14

హైదరాబాద్, సికింద్రాబాద్, తిరుమలగిరి, బొల్లారము దివ్యజీవన సంఘశాఖల యాజమాన్యము క్రింద ఈనెల 27, 28, 29 తేదీలు గురుపూర్ణిమ సందర్భమున 5వ ఆంధ్రప్రదేశ దివ్యజీవన సంఘ సమావేశం హైదరాబాదులో బాలాజీభవనమందు జరుపబడును. లక్షార్చన 24 గంటలు అఖండ కీర్తన ఉదయము లందు ప్రాణాయామ, యోగాసన ప్రదర్శనములు సాయంకాలంలందు అనుభవజ్ఞులగు స్వాములచేతను, సుప్రసిద్ధ విద్వాంసులచేతను ఆధ్యాత్మిక విషయములను గూర్చి ఉపన్యాసము లివ్వబడును.

29వ తేదీ సా॥ 7 గంటలనుండి 15 సంవత్సరములు మించని బాల బాలికలకు శ్రీ మద్భగవద్గీత పోటీలు జరుగును. 12వ అధ్యాయముగాని 15వ అధ్యాయముగాని పుస్తకాపేక్షలేక అప్పగించవలెను. పోటీలో గెలుపొందిన వారికి బహుమతులివ్వబడును.

తప్పక దర్శించండి:
ఆబిడ్స్‌రోడ్‌లోని మూసా బిల్డింగ్స్‌లో రేపు మ॥ 1-00 గం॥

గొప్ప వేలం

హైదరాబాద్ ప్రముఖుల భవనములనుండి సేకరించబడిన వస్తువులు మరియు కుమారి హిల్డా మండ్‌గిల్ సన్ ఎస్టేట్ యొక్క చరాస్తులు ను ఆంధ్రప్రదేశ్ ఆఫీషియల్ ట్రస్టీ సూచనల ప్రకారం వేలం వేయబడును.

క్యూరియోలు, పూర్వపు చైనా విగ్రహములు, ఇంగ్లీష్ క్రాకరీ, కట్లరీ, గ్లాస్‌వేర్, ఇ. పి. వేర్. చాందిలరీలు, బ్యాస్కెట్లు, తివాచీలు, డ్యూరీలు, ఫ్రెంచి మ్యూజికల్ బెడ్, జర్మన్ పియానో, రిఫ్రిజిరేటర్, విద్యుత్ పంకాలు, ఇనప్పెట్టెలు, అలంకరణ వస్తువులు, ఫర్నిచర్.

నేడే సా॥ 5-00 తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్,
ప్రఖ్యాత, ప్రభుత్వ అండ్ పబ్లిక్ ఆక్షనీర్స్,
బ్రాంచి; మూసా బిల్డింగ్, ఆబిడ్ రోడ్.
ఫోన్: 4849.

నేడే చూడండి! నేడే చూడండి!

ప్రతి సన్నివేశము ప్రేక్షకులు అద్భుతముగా పొగడుచున్నారు.



తా: ఎన్. టి. రామారావు, అంజలి, గుమ్మడి, కృష్ణకుమారి, చలం, రేలంగి, సూర్యకాంతం, గిరిజ.

సాగర్ — హైదరాబాద్. | ప్యారడైజ్ — సికింద్రాబాద్.

ఆటలు:- 2-30, 6-00, 9-30.

సాగర్‌లో ప్రతిరోజు మ్యాటినీ.

రాజరాజేశ్వరి- వరంగల్. అశోక్ - నిజామాబాద్.

—ఈస్టు ఇండియా విడుదల.

4 వ సంయుక్త వారము

కె. పి. ఆర్. ప్రొడక్షన్స్ వారి:

కన్నకొడుకు

తా॥ జగ్గయ్య, దేవిక, రామకృష్ణ, కృష్ణకుమారి, రాజనాల, రమణారెడ్డి, బాలకృష్ణ, పేకేటి

దీపక్ — హైదరాబాద్ | మినర్వా — సికింద్రాబాద్ | లక్ష్మి — వరంగల్

నేడు 3 ఆటలు: 2-45, 6-15, 9-30.

(Nima) —పూర్ణా విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

బౌద్ధ మతములో భక్తి విశ్వాసములు గలిగిన సన్యాసి, హంతకుడుగా మారిన వింత గాథ.

పి. ఎ. ఫిలిమ్సు:

అంగూశిమాల

(గేవాకలర్) (హిందీ)

తా: భారత్‌భూషణ్, నిమ్మి, అనితాగుహ, చంద్రశేఖర్, ఉల్లాస్, అచలసహదేవ్, మన్ మోహన్‌కృష్ణ, హెలెన్.

ప్రభాత్ — హైదరాబాద్. | అలంకార్ — సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥

—జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

10 వ సంయుక్త వారం!

సిందూర్ ఫిల్మ్స్ సమర్పించు

ఎవరు దొంగ?

రీగల్ - సైదాబాద్.
(వైడ్‌స్క్రీన్)
ఆటలు: 2-30, 6-00, 9-30.

2 వ వారం!

జైహింద్ సూర్యాపేట్

—ఉదయ (శ్రీ) పిక్చర్స్ విడుదల

18 వ సంయుక్త వార!

ఫిల్మ్ యు గ్స్:

అసకాపడ

ప్రకాష్ - మంగల్ హాట్

చిత్రా - సికింద్రాబాద్ లో

ఆటలు: 3-15, 6-15, 9-30.

మరియు

ప్రభాత్ - నిజామాబాదు

శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల

MEI MYSORE ELECTRICAL INDUSTRIES LIMITED MYSORE ROAD BANGALORE CITY

AIR BREAK
HAND OPERATED
STAR-DELTA STARTERS

"MEI" STAR/DELTA STARTERS HAS BEEN DESIGNED TO PROVIDE AN EFFICIENT CONTROL FOR MOTORS UPTO 20 H P (30 AMPS) AT 400 VOLTS. THEY ARE MODERN IN DESIGN AND HAVE SPECIAL FEATURES BRIEFLY ENUMERATED ABOVE.

Industrial & Agricultural Eng. Co. (Hyd.) Ltd.

Phone: 34481 Gunfoundry HYDERABAD (A.P.) Grams: "PUMPS"

Associated Offices at: BOMBAY, CALCUTTA, BANGALORE, MADRAS & NEW DELHI.

నేడే చూడండి! నేడే చూడండి!

కుటుంబములకు మంచి కాలక్షేపము చిచ్చు చిత్రము.

విజై ఫిల్మ్స్ వారి:

పియా మిలన్ కి ఆస

దర్శకత్వం, సంగీతం:
ఎస్. ఎన్. త్రిపాఠి.

అశోక్ & మనోహర్
హైద్రాబాద్. సికింద్రాబాద్.

ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

—జనతా చిత్రా విడుదల.

6 వ సంయుక్త వారం!

భరణీ వారి:

బాటసారి

నిర్మాత, దర్శకుడు: పి. రామకృష్ణ

కమల్ రాజేశ్వర్ శ్రీనివాస్
హైదరాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

నేడు 3 ఆటలు: 2-30 6-00 మరియు 9-30 గం॥ —నవయుగ.

మావద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత
"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ) } రూ. 3 మాత్రమే
(డెమ్మిసైజు 137 పేజీలు)

(2) గోవిందరామాయణము
సీతావియోగము (ఉత్తరకాండ) } రూ. 3 మాత్రమే
(డెమ్మిసైజు 129 పేజీలు)

భవాని భట్టాచార్య విరచిత

(1) సోమెనీ హంగర్సు - నవల
(తెలుగు అనువాదము) } రూ. 2-00
(డెమ్మిసైజు 311 పేజీలు (పోస్టేజి వేరే)

వ్యవంతమైన మహాయుగంలో తెలుగు వారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం

పోరంకి దక్షిణామూర్తి: (నవల)
నివేదన } రూ. 2-00

మేనేజరు,
గోలకొండ పత్రిక
బషీర్‌బాగ్‌రోడ్, హైద్రాబాద్.

లేఖాముఖం

సచివాలయాన్ని బేగంపేటలో నిర్మించుటతగదు

ఆర్యా!

బేగంపేటలో సచివాలయ నిర్మాణముపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము హైదరాబాదు ప్రజల అభిప్రాయముల మరియు కష్టములను విచారించక మానము వహించుట చాలా శోచనీయం. ప్రతిదినమూ జనవాణి యొక్క శక్తి బేగంపేటలో సచివాలయ నిర్మాణ కార్యక్రమమును అంతమొనర్చి హైదరాబాదు నగర మధ్యలోనే విశాలమైన మైదానములలో నొకదానిని పరిశీలించి గొప్ప ధనరాశి వ్యయమును తగ్గించవచ్చును అని బలపరుస్తూంది. బేగంపేట ప్రాంతము విమానాశ్రయము యొక్క అలజడిచే సచివాలయానికి యుక్తమనుట అవివేకము. ఇంతేకాకుండా ఏడు అంతస్థుల భవన నిర్మాణానికి పూనుకున్న ప్రణాళికను మూడు అంతస్థులుగా నిర్మించుటకు కోట్లరూపాయలచే ఆధునిక పరికరాలచేత అలంకరించదలచినప్పుడు అర్ధభాగము ధనరాశి పునాదులను తీసి వాటిని హుసేన్ సాగర్ యొక్క నీటిపదునును దూరము చేయుటకు వ్యయము చేయవలసి ఉంటుంది. వర్షాకాలములో ఆప్రాంతమంతా అలమయముగా ఉంటుంది. ఇట్టి ప్రదేశము నూతన సచివాలయానికి అప్రశాంతమేకాక ఆరోగ్యరీత్యా గూడ సరిపడదు. సచివాలయములో పనిచేసే గుమస్తాలు మోటారుకార్లుగల వారుకారు. అందరూ బైసిక్లుపైననే వచ్చేవారు. ప్రజలు కేవలం బస్సుల ఛార్జీలు పెద్దమొత్తాన చెల్లించుటకు గురియౌతారు కనుక హైదరాబాదు నగరములోనే సచివాలయమును నిర్మించి ప్రాచీన నగరానికి శోభ వర్ధిల్లునట్లు చేయగలరని ఆశించుచున్నాను.

హైదరాబాద్ 14-7-1961 | ఇట్లు స్వతంత్రబాబ్

సంకుచితాభిప్రాయములు ఎందుకు?

ఆర్యా!

ఆంధ్రప్రదేశమును నెలకొల్పుకొనిన తరువాతమంచి ప్రభుత్వ భవనములను క్రొత్తగా నిర్మించుకొనవలయునని ప్రభుత్వపు ఆలోచనలో ఉన్నది. ఇందులకు మొదలు సచివాలయ భవనమును బేగంపేటవద్ద నిర్మించుకొనుటకు ఒక సూచన రూపమునందు ఒప్పందము జరిగినది. ఇది హైద్రాబాదు - సికింద్రాబాదు నగరములను కలుపుచు కొన్నిసదుపాయములను సికింద్రాబాదు నివాసులకు కావలయుననిగూడ కోరియుండిరి. నగరములో ఉన్న ప్రతివ్యక్తికి ఉత్తమరీతి సదుపాయములను చూడవలసినది ప్రజాప్రభుత్వంకాని, ప్రజలకు అందుబాటులోలేని స్థలమునందు ఏది నిర్మించినా అది ప్రజలకు ఇక్కట్లే కదా!

బేగంపేట స్థలమును ఇంతకు పూర్వము విమాన సర్వీసువారు స్వయం వ్యతిరేకించిన విషయము మరచి పోవుచున్నాము. ఆస్థలమునందు నిర్మించితే మొదటి ఇబ్బంది విమాన సర్వీసువారి అలజడి రాత్రింబగళ్ళు విమానాల ధ్వనులతోనే సరిపోవచ్చును. సచివాలయ భవనము ఐదు అంతస్థులని మొదలు ఆలోచించియున్నారు. విమాన సర్వీసువారి వ్యతిరేకతవల్ల దానినికాదని మూడంతస్థులకు మార్చి యుండిరి. కావున ప్రతిక్షణము ఉద్దేశ్యములను మార్చి ప్రాంతీయతకు పలుకుబడి చూపడం చాల శోచనీయమని చెప్పవచ్చును. రాష్ట్రపురోభివృద్ధికి ప్రజలు తోడుపడవలసి యున్నది. ఇందులకు ప్రభుత్వఆలోచనసక్రమమేమైనప్పుడు ప్రజలు బలపరుచుదురు. ఇప్పుడు ప్రభుత్వ ప్రతిపాదన ప్రజలకు అనుకూలముగాలేదు గనుకనే దీనిని త్రోసి రాజన వచ్చును. సికింద్రాబాదువారు సికింద్రాబాదులోనే సచివాలయము ఉండవలయునని పట్టుబట్టుచున్నారు.

హైదరాబాదు నివాసులు హైదరాబాదు యందే ఏకొనలో నిర్మించిన మాకు అభ్యంతరములేదని తెలుపుచున్నారు. గోలుకొండ కోటయని, కింగ్‌కోఠియని, బేగంపేటయని ఇటుల నానారకముల స్థలములను చూపుచున్నారు. ఇవి అన్నియు వారి వారి ప్రాంతీయ పలుకుబడిని పెంచుకొనుటకు నాయకత్వపు చైతన్యమును చూపి రాజకీయ పలుకుబడిని పెంచుకొను ఉద్దేశ్యములుతప్ప ప్రజలమేలుకు రాష్ట్ర అభివృద్ధికి చేయువనులు మాత్రము శూన్యమని చెప్పవచ్చును. కొన్నివందల సంవత్సరములనుంచి పని చేయుస్థలమునే అభివృద్ధి చేసుకుంటే జంటనగరాలకు మధ్యస్థలము కావున ఎవరికీ అభ్యంతరముండకపోవచ్చును. ఇప్పటివరకు వచ్చిన ఆలోచనలను, ఉద్దేశ్యములను పరిశీలించి భవిష్యత్తు కొరకు ప్రజల ధన వ్యయమును కాపాడి రాజధాని చరిత్రకు ఎటువంటి లోటు రాకుండ చూడవలసిన కర్తవ్యం ప్రజలు-ప్రభుత్వము వహించవలసియున్నది. ఇదియేనిజమైన ప్రజాస్వామ్యపు సిద్ధాంతమని నా అభిప్రాయము.

గడ్డిఅన్నారం 14-7-1961 | ఇట్లు చేగూరిసత్యనారాయణ

కాశ్మీర్ సమస్య సత్వరం తేలిపోవాలని అయూబ్

త్వరలో పరిష్కారమౌతుందని కెన్నడి ఆశాభావం

వాషింగ్టన్, జులై 14

అంతర్జాతీయ కమ్యూనిజం మొదటి దశలో దక్షిణ ఆసియాలలో తమ ప్రాబల్యాన్ని పెంచుకొనుటకు తలపెట్టిందని, కనుక దక్షిణాసియాకు సంబంధించిన సమస్యలను తర్వగా పరిష్కరించుట ప్రస్తుతావసరమని ప్రెసిడెంట్ కెన్నడీ, జనరల్ అయూబ్‌ఖాన్ ఒక నిర్ణయానికొచ్చినట్లు నిన్న వైటుహౌజ్ నుండి వెలువడిన సంయుక్త ప్రకటనలో వెల్లడించ నైనది.

దక్షిణ ఆసియాలో ప్రస్తుతమున్న పరిస్థితులను బట్టి కాశ్మీర్ సమస్యను సత్వరము పరిష్కరించుకునే అవసరమేర్పడిందని ప్రెసిడెంటు అయూబ్ ప్రకటించగా యీ వివాదము త్వరలో పరిష్కారము కాగలదనే ఆశాభావాన్ని కెన్నడీ వ్యక్తము చేశాడు.

పాకిస్తాన్ పంచవర్ష ప్రణాళికా అవసరాలను తీర్చుటకు విదేశాల ఆర్థిక సహాయమవసరమని అయూబ్, కెన్నడి అంగీకరించారు. అమెరికా తగు సహాయము చేస్తుందని కెన్నడీ హామీ కూడ యిచ్చారు. పాక్ తన భద్రతను సురక్షితము చేసుకొనేందుకు వీలుగా అమెరికా సైనిక సహాయము కూడ విస్తృతీకరించబడుతుందట.

పాకిస్తాన్ అన్ని పొరుగుదేశాలతో స్నేహ సంబంధాలు నెలకొల్పుకొనుటకాంక్షతో నున్నదని అయూబ్ ప్రకటించాడు.

పాకిస్తాన్ స్వాతంత్ర్యమును పరిరక్షించుట అమెరికా తన జాతీయ ప్రయోజనము వలె పరిగణిస్తుందని 1959 మార్చిలో కుదుర్చుకోబడిన ఒడంబడికను రెండుదేశాల అధ్యక్షులు తిరిగి బలపరచారు. పాకిస్తాన్ నుదురాక్రమించకుండా ప్రస్తుతమున్న సమష్టి రక్షణ యేర్పాట్లను కూడ వారు బలపరచారు.

బెర్లిన్, ఆగ్నేయాశియా, ప్రత్యేకముగా లావోస్‌లో ఈమధ్యకలిగినపరిణామాల వల్ల వుత్పన్నమగు ప్రమాదాలను కెన్నడి, అయూబ్‌లు పరిశీలించారని కూడ ఆ ప్రకటనలో పేర్కొనైనది.

(మొదటి పేజీతరువాయి)

కాశ్మీర్ విషయమై మీతో సంప్రదింపుల కొనసాగించుమని ప్రెసిడెంట్ కెన్నడి శ్రీ నెహ్రూను కోరనున్నారా అని ఒక విలేఖరి అడుగగా సమయమొస్తే అంతా వెల్లడౌతుందని, యింతకు ముందెన్నో పర్యాయాలు అమెరికా అలా అడిగిందని, సంప్రదింపులు యెన్ని పర్యాయాలు జరిగినా లాభ మేమీ కూన్యమని అయూబ్ తెలిపాడు.

రష్యా, చైనాల విభేదాలను గూర్చి ప్రశ్నించగా నిజముగా భేదాలున్నవని యెవరూ నమ్మరని ఆయన అన్నాడు. ఉమ్మడి సరిహద్దు ఒడంబడికను పాకిస్తాన్ చైనాతో కుదుర్చుకొన్నదా? అన్న ప్రశ్నకు అట్టి ఒడంబడిక అవసరము లేదన్నారు. ఆఫ్ఘాన్ పరిస్థితిని గూర్చి కూడ అయూబ్, కెన్నడీతో చర్చించారట. ఒక సంవత్సరములో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వము పాకిస్తాన్‌లో నెలకొంటుందని ఒక విలేఖరికి ఆయన చెప్పాడు.

నిజామాబాదు జిల్లాలో కలరా పరిస్థితి

మునిసిపల్ అధ్యక్షులు శ్రీ కె.వి. గంగాధర్ పత్రికా ప్రకటన

నిజామాబాద్, జులై 14

నిజామాబాద్ మునిసిపాలిటీ అధ్యక్షులు శ్రీ కె.వి. గంగాధర్ ఈ విధముగా ఒక ప్రకటన జారీచేశారు:

నిజామాబాదు జిల్లా సారవంతమయినప్రదేశం. ఈపట్టణంచుట్టు కాలువలు ఉన్నవి. వర్షాకాలం ఆరంభంలో కలరా వ్యాధికి చుట్టుప్రక్క గ్రామములు గురిఅయినవి. జూన్ నెలలో నిజామాబాదు పట్టణము ఈ వ్యాధికి గురిఅయినది. ఈ పరిస్థితి గమనించి జిల్లా ఆరోగ్యశాఖాధికారికి తెలిపిన వెంటనే జిల్లాఅధికారి చర్యగైకొని ఇనాక్యులేషన్స్‌సప్లయిచేశారు. జిల్లా ఆరోగ్యశాఖ మరియు వైద్యశాఖాధికారులు మరియు మునిసిపాలిటీ కలిసి కలరాను ఎదుర్కొన్నారు. హోటళ్ళను, మార్కెట్టులో అమ్మబడుతున్న పండ్లుఫలములు తనఖీ చేయుచు మురికి పండ్లు అమ్మగూడదని ఆదేశించబడినది. పట్టణమును అతి పరిశుభ్రముగా చేయుటకు 40 మంది లేబర్లను నియమించుట జరిగినది. మునిసిపాలిటీ సిబ్బందిని మరియు వాహనములను రెగ్యులర్‌గా వాడబడినది. మునిసిపాలిటీ ఆరోగ్యశాఖవారు జిల్లా ఆరోగ్యశాఖవారితో సహకరించి పనిచేశారు. నిజామాబాదులో దురదృష్ట వశాత్తు గొప్పవర్షము పడుటలేదు. ఈ వ్యాధి ఎక్కువగా ఇరుకువీధులలోనేఉన్నది. మునిసిపాలిటీ మరియు ఆరోగ్యశాఖ మరియు సేవాదళమువారు పనిచేయుచున్నారు. ప్రభుత్వం కొత్తగా కొంత సిబ్బందినిపంపుటయేగాక 75 వేలమందికి ఇనాక్యులేషన్ చేయబడినది. ప్రస్తుతం కలరా అదుపులో యున్నదని చెప్పవచ్చును.

జిల్లా ఆస్పత్రిలో ఇనాక్యులేషన్ వార్డుకూడ ప్రారంభించబడినది ప్రభుత్వము ప్రెస్‌నోట్ ద్వారా నిజామాబాదు జిల్లాలో కలరావ్యాధినిగురించి వివరముగా తెలుపబడినది.

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ దిల్‌సుఖ్ రాం స్థానిక పత్రికా విలేఖరులకు కలరా విషయములు సంపూర్ణముగా తెలియజేశారు. నిజామాబాదు మునిసిపాలిటీ, ఆరోగ్యశాఖ, జిల్లాకలెక్టర్, వైద్యశాఖవారు, పురపాలక సంఘం వారితో సహకరించినారు.

రజకవృత్తికి చెరువులు

కేటాయించాలని ముఖ్యమంత్రికి ప్రదేశ్ సంఘాధ్యక్షుని విజ్ఞప్తి

హైద్రాబాదు, జులై 14

రజకవృత్తికి మంచినీటి సౌకర్యం కల్పించుటకుగాను ప్రతి గ్రామములో ఒకచెరువును కేటాయించ వలసిందని ఇటీవల విజయవాడలో జరిగిన ప్రదేశ్ రజకజన మహాసభలో ప్రభుత్వాన్ని కోరుతూ చేయబడిన తీర్మానముల ఒక మెమోరాండాన్ని ముఖ్యమంత్రి శ్రీడి. సంజీవయ్యకు రజక సంఘాధ్యక్షుడు శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు యిటీవల యిక్కడ అందజేశారు.

చెరువులను ప్రత్యేకించటం పంచాయతీల యిష్టానికి వదలి వేస్తూ జారీ చేయబడిన జి. వో. 892 ఎచ్చటా అమలుజరుప బడలేదు. వేసవికాలంలో పుష్కలముగా నీరులభించుటకు అనువుగా ఉండుటకుగాను చేపలుపట్టుకునే హక్కుతో కొద్దిమొత్తాలకు ఆయా గ్రామ రజకజన సేవా సంఘాలకే వజుకివ్వాలని పంచాయతీలకు ప్రభుత్వం ఆదేశం పంపాలని, పట్టణాల్లో ధోబీఘాటాల నిర్మాణం చేయించి, తలదాచుకోటానికి ఆరినబట్టలు వర్షాలకు తడువకుండా జాగ్రత్తపరచు కోవటానికి షెడ్లు నిర్మించాలని మున్సిపాలిటీలకు ఉత్తరువులు పంపించాలనీ ప్రభుత్వాన్ని ఆ తీర్మానాలలో అర్థించామని శ్రీ వెంకటేశ్వర్లు మెమోరాండములో తెలియజేశారు.

పారిశ్రామిక వివాదం

హైద్రాబాద్, జులై 14

పనినుండి తొలగించినందుకు హైద్రాబాదు సోప్, సిలికేట్ కార్మికులసంఘానికి చెందిన శ్రీహనుమంతుకు సికింద్రాబాదు చిలకలగూడలోని మోడరన్ కెమికల్స్ యజమానులకూమధ్యఏర్పడిన వివాదం హైద్రాబాదు కార్మికుల న్యాయసానంవారి తీర్పునకు పంపబడింది.

తెనాలిలోని ఆంధ్రరత్న పవర్ ప్రెస్ యజమానులకూ, టైండర్ అయిన శ్రీ వి. ఆంజనేయులకు మధ్య అతడుపనిలోనుంచి తొలగించబడినవిషయంలో ఏర్పడిన వివాదం పరిష్కారార్థమై గుంటూరులోని కార్మికవివాదాల న్యాయస్థానానికి నివేదించబడినది. ఈవ్యవహారంలో ఆంధ్రప్రాంత ప్రెస్ పనివారలసంఘం శ్రీ ఆంజనేయులకు ప్రాతినిధ్యం వహిస్తున్నది.

రైలులో లెక్చరర్‌ను హత్య చేసిన సందర్భంలో ఇద్దరి అరెస్టు

భోపాల్, జులై 14

ఖాండ్వా పాలిటెక్నిక్ లెక్చరర్ శ్రీ రఘురామన్ హత్యసందర్భంగా పోలీస్ నిన్న యిద్దరిని అరెస్టు చేసింది. శ్రీ రఘురామన్ బొంబాయికి వెళ్ళుచున్న పఠాన్‌కోట్ ఎక్స్‌ప్రెస్‌లో ఖాండ్వాకు వెళ్ళేందుకై నిన్న యిచట రైలు నెక్కాడు. ఇటార్సీ రైల్వే స్టేషన్‌లో ఆయిన హత్యచేయబడి యుండుట గమనించబడింది. అరెస్టు చేయబడిన వారిలో నొకరి నుండి శ్రీ రామన్‌కు చెందిన ఒక బంగారుగొలుసు, చేతిగడియారము, 60 రూపాయలు కూడ పోలీస్ వశపరచుకున్నది.

రాకపోకలు

ఆహారం, వ్యవసాయ, కార్మిక, అటవీశాఖల మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి జులై 17న ఉదయం 8-30 గంటలకు బయలుదేరి వరంగల్ జిల్లా నరసంపేట మీదుగా నెక్కొండ వెడతారు. అరోజే రాత్రి 11-30 గంటలకు హైద్రాబాదుకు తిరిగివస్తారు. తిరిగి 18న ఉదయం 7 గంటలకు బయలుదేరి కామారెడ్డి మీదుగా సిర్సిల్ల (కరీంనగరం జిల్లా) వెడతారు. తిరిగి ఆరోజే సాయంత్రం 6 గంటలకు రాజధానికి చేరుకుంటారు.

మళ్ళీ 20వతేదీ సా॥ 4-30 గంటలకు బయలుదేరి వరంగల్ జిల్లా మహబూబాబాద్ తాలూకా మరిపెడి వెళుతారు తరువాత మహబూబాబాద్, జమండ్లపల్లి, కామేపల్లి, సీరోలు, మొగిలిచర్ల, కంచర్ల గూడెం, గుండ్రాతిమడుగు, రజాలీపేట, మడపూరు గ్రామాలలో పర్యటించి 23వతేదీరాత్రి రాజధానికిచేరుకుంటారు.

ప్రణాళికల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి జులై 19నఉదయం 10-15 గంటలకు బయలుదేరి విమానంలో బెంగుళూరు వెడతారు. అక్కడనుంచి కుప్పావెళ్ళి పంచాయతీ సమితికి ప్రారంభోత్సవం జరిపి, ఆ తర్వాత ధర్మవరం, గుత్తి, అనంతపురం, కల్యాణదుర్గం, కర్నూలు. గిద్దలూరు పర్యటించి, జులై 23 వ రాజధానికి తిరిగి వస్తారు.

ఆయిల్ ఇంజన్లు, పంపుసెట్ల సప్లయి

హైదరాబాదు, జులై 14

1961-62 లో తక్కావీ పద్ధతిమీద తెలంగాణా, ఆంధ్రప్రాంతములోని వ్యవసాయ దారులకు పంచిపెట్టడానికై 225 ఆయిల్ ఇంజన్లు, 170 ఎలక్ట్రిక్ మోటారు పంపుసెట్లు కొనేందుకు ప్రభుత్వము రు. 8. 18 లక్షల వ్యయాన్ని మంజూరు చేసింది.

నగర వార్తలు

దొంగనాణెముల చలామణికి యత్నిస్తున్న వ్యక్తి అరెస్టు

లెనారన్‌కు చెందిన రాంలాల్ అను వ్యక్తి 4, 8 అణాల దొంగ నాణెములను సికింద్రాబాద్‌లో మార్చుటకు యత్నించుచుండగా నగర పోలీస్ నేరశాఖ మొన్న అరెస్టు చేసింది. రాంలాల్ అతని సహచరులతో కూడి దొంగ నాణెములను చలామణిచేయుటకు కొంత కాలం క్రితం నగరానికి వచ్చాడట. రాంలాల్ ఉత్తరదేశములోని యేదో ఒక దొంగ నాణెములు తయారు చేయు సంస్థతో సంబంధము కలిగియుంటాడని అనుమానించి పోలీస్ శీఘ్రముగాపరిశోధనలు జరుపుచున్నది.

వ్యభిచారిణులకు జరిమానాలు

దారుస్సలాం ప్రాంతంలో ముగ్గురు వ్యభిచారిణులువిటులనాకర్షించప్రయత్నిస్తుండగా మొన్న రాత్రి పోలీసులకు పట్టుబడ్డారు. వారిని నిన్ననగర 7 వ మేజిస్ట్రేట్ కోర్టులో విచారణకు హాజరు పరచగా మేజిస్ట్రేట్ యీ ముగ్గురిలో యిద్దరికి చెరి పది రూపాయలు మూడవ మనిషికి రూ. 15 లు జరిమానా విధించారు.

సర్వీస్ కమిషన్ ఫలితాలు

హైదరాబాదు, జులై 14

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గత జూన్‌లో ఎడ్యుకేషనల్ సబార్డినేట్ సర్వీస్‌కై నిర్వహించిన అడ్వాన్స్‌డ్ లాంగ్వేజి (తెలుగు) టెస్టులో 8421, 8490 మరియు 9699 నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. 10241 నంబరు అభ్యర్థి ఫలితం తర్వాత ప్రకటింపబడును.

వెండి బంగారు ధరలు

సముద్రాల రామలింగయ్యగారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైదరాబాదు, జులై 14

బంగారము	140-00
ఆశోక్ చీపులు	141-25
నవరన్	94-00
వెండి 100 తు.	288-00
చిల్లర	2-87

న్యూయార్కు పత్తి

న్యూయార్కు,	జులై 14
ప్రారంభం	34-24
ముగింపు	34-28

ఆఖరిసారి వేలం

ఉస్మాన్‌గంజ్ వద్ద బసంత్‌గిర్జి బాగ్ అనుకొనియున్న ట్రిసిలాఅబ్దుల్లాఅను రెండు ఇండ్లు నెం. 5-2-218 వ్యాపార కేంద్రములో, మార్కెట్ స్కూల్స్ ఆఫీసులకు సమీపము వున్నవాటిని 16-7-1961 ఆదివారం ఉ॥ 9-0 గం॥ వేలం వేయబడును. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే స్వాధీనపరుచబడును. ఈ సదవకాశమును వినియోగించుకోండి. వీటికి ఎదురుగా కొత్తగంజ్ నిర్మించబడుచున్నది.

సంప్రదించండి:
మహమ్మద్ మహబూబ్
గవర్నమెంట్, పబ్లిక్ అక్షనీర్స్
మదీనా బిల్డింగ్‌లో
పత్తర్‌గట్టి, హైద్రాబాద్.

జిందా తిలిస్మాత్

1961 సం॥ జులై 15 వ తేది

జిందా తిలిస్మాత్ తయారుచేయుటలో ఉపయోగించబడు ముడివస్తువుల ధరలు చాల పెరిగినందున, ఈ క్రింద తెలుపబడిన నూతన హోల్‌సేల్ రేట్లు

1961 సం॥ జులై 15 వ తేది నుండి

అమలు పెట్టబడును.

జిందా తిలిస్మాత్ నెం. 1 సీసా

	డజను రేటు: రు. న.పై.
1 నుండి 11 డజనుల వరకు	13-50
12 నుండి 24 డజనుల వరకు	12-25
25 డజనులు అంతకు ఎక్కువ	11-25

జిందా తిలిస్మాత్ నెం. 2 సీసా

1 నుండి 11 డజనుల వరకు	6-75
12 నుండి 24 "	6-25
25 డజనులు, అంతకు ఎక్కువ	5-75

జిందా తిలిస్మాత్ నెం. 3 సీసా

1 నుండి 11 డజనుల వరకు	4-00
12 నుండి 24 "	3-75
25 డజనులు అంతకు ఎక్కువ	3-50

కమిషన్‌కు సంబంధించిన నియమములు, షరతులలో ఏ మార్పు లేదు.

కార్ఖానా జిందా తిలిస్మాత్

హైద్రాబాదు వారిచే జారీ చేయబడినది

Universal

25 వ వారము!

ప్రసాద్ ప్రొడక్షన్స్:

సస్సురాల్

రాయల్ - హైద్రాబాద్

నేడు 3 ఆటలు: 3-00, 6-15, 9-30.

8 వ వారం!

చంద్రకాంత్ రాయ్‌చూర్. | లక్ష్మి నాందేడ్.

12 వ వారం: రమేష్ నిజామాబాదు.

11 వ వారం: రీగల్ లాతూర్.

5 వ వారం:

సైదియా-బారంగాబాదు.

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

(Trupix)

గోలకొండపత్రిక చందారేట్లు

సంవత్సరమునకు ...	రు. 27/-
అర్ధ సంవత్సరమునకు ...	రు. 14/-
మూడు నెలలకు ...	రు. 7/-
ఒక పత్రిక వెల	7 నయా పైసలు.

మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు,
గోలకొండ పత్రిక.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd. at the Golkonda Printing Press, Hyderabad A.P